ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 02, ఫిబ్రవరి 2023 16 పేజీలు




## మనోహరంగా రామయ్య కళ్యాణం



రామాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

16లో..



# రైతులకు పెద్దపీట

2లో..



త్వరలోనే పూర్తిస్థాయిలో రుణమాఫీ

సేంద్రియ ఎరువులతో వ్యవసాయానికి ప్రోత్సాహం

ఖమ్మం జిల్లాలోనే మిర్చి సాగు ఎక్కువ

రైతు వేదికను ప్రారంభించిన మంత్రులు

**ముదిగొండ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్ తలపెట్టిన ఏ కార్యక్రమం అయినా ఆపే ప్రసక్తే లేదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ముదిగొండ మండలంలోని మాదాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదికను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... కరోనా కారణంగా రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేకపోయామని అయినా వడ్డీతో సహా రుణమాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో



# పదోన్నతుల కోసం పోరాటం

లాంగ్వేజి పండిట్స్ సహాయ నిరాకరణ

9, 10 తరగతులకు బోధన నిలిపివేత

పదోన్నతులు కల్పించాలని డిమాండ్

**ఖమ్మం, ప్రభాతవార్త :** లాంగ్వేజి పండిట్‌లు ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పోరు సాగిస్తున్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదు. ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం జీవోలు జారీ చేస్తుందే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. పదోన్నతులు ఇస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పుడల్లా తమ సమస్య కూడా పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో లాంగ్వేజి పండిట్స్ తిరిగి ఆందోళనకు దిగారు.



2లో...

## అన్యాయంపై ఆవేదన

కాంగ్రెస్ నేతల ప్రత్యేక సమావేశం



**ఖమ్మం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పరిరక్షణ సమితి సమావేశం బుధవారం ఖమ్మంలో జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తల మనోవేదనను ఈ సమావేశంలో

## సస్పెండ్‌తో ఒరిగేదేమీ లేదు..!

2లో...

పార్టీ పదవులు కాదు

పొంగులేటి ఆదరాభిమానాలు మాకు ముఖ్యం

కట్టెకాలే వరకు మా పయనం శీనన్నతోనే

**ప్రభాతవార్త, రఘునాథపాలెం**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటే మా బాటగా కొనసాగుతున్న మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిందని రఘునాథపాలెం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరవాత్ రామ్మూర్తి నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అరీపు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటిని ఢీకొనే శక్తి లేక మా లాంటి వారిపై పార్టీ చర్యలకు ఉపక్రమించిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో

## పోడు పట్టాల జారీకి చర్యలు చేపడుతున్నాం : కలెక్టర్

2లో...



**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 – ప్రభాతవార్త:**

పోడుసాగు చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో పోడు పట్టాలు జారీ చేసేందుకు రెవెన్యూ, అటవీ, కమిటీ సభ్యులతో సమీక్షించారు.

## నాపై విమర్శలు చేసేందుకు మీరెవరు

6లో...



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిపై ఎంపీపీ ఘాటు వ్యాఖ్యలు

చండ్రుగొండ బీఆర్ఎస్‌లో ముదిరిన వర్గపోరు

# రైతులకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నారని త్వరలోనే పూర్తిస్థాయిలో రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా మొన్న సోదరుడు పొంగులేటి తెలంగాణాలో రైతులకు కరెంటు కష్టాలు ఉన్నాయని అంటున్నారంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. తెలంగాణలో అమలౌతున్న అనేక రకాలైన సంక్షేమ పథకాలు దేశంలోనే మరి ఏ రాష్ట్రంలో అమలు కావటం లేదని రానున్న రోజుల్లో వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించేలా భూసారం పెంచేలా రైతులు అధిక దిగుబడి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని వారు అన్నారు. సీఎం కేసీఆర్ కంటే తెలంగాణాలో ఎక్కువ అభివృద్ధి చేసే వారు ఉంటే ముందుకు రావాలని మంత్రి సవాల్ విసిరారు.

– మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ....

తెలంగాణలోని అన్ని జిల్లాల కంటే ఖమ్మం జిల్లా వ్యవసాయంలో ముందంజలో ఉందని ఖమ్మం జిల్లాలో పండించే పంటలు మరెక్కడా పండటం లేదని తేజ మిర్చి రకం అత్యధికంగా పండిస్తున్నది మనమేనని అన్నారు. ఖమ్మం జిల్లాలో అగ్రికల్చర్ కాలేజీని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి అధ్యక్షులు కొండబాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఎమ్మార్వోవన శిరీష, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎర్రబోలు వీరబాబు, మందారపు వెంకన్న, సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి, పొట్ల వెంకటప్రసాద్, పచ్చ సీతారామయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంక మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో తెలుగు, హిందీ, ఉర్దూ దేశీయ భాషలను బోధించే ఉపాధ్యాయుల పదోన్నతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రస్తుతం రాష్ట్రంలో 12 వేల మంది భాషా పండిట్లు, పిఇటిలు ఉన్నట్లు సమాచారం. 2017 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ భాషా పండితులకు పదోన్నతులకు కల్పిస్తామని హామీ ఇవ్వగా నేటికీ కార్యరూపందాల్చలేదు. భాషా పండితుల విద్యార్హతల్లో కూడా ఎలాంటి తేడా లేదు. డిగ్రీతో పాటు ఎంఫిల్, పిహెచ్‌డి కూడా పూర్తి చేసిన భాషా పండితులు ఉన్నారు. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు, విద్యా మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. స్పందన కొరవడింది. ప్రతిసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు భాషా పండితుల సమస్య తెర మీదకు తెచ్చి ఎన్నికల అనంతరం కనుమరుగు చేస్తున్నారు. ఒకసారి 17, 18 జీవోలు కూడా జారీ చేసి ఎమ్మెల్సీ ఎన్నికలు అవగానే వదిలేశారు. పదోన్నతులకు అర్హత ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. గ్రేడ్-2 భాషా పండితుల జాబ్‌చార్ట్ ప్రకారం 8వ తరగతి వరకే విద్యాబోధన చేయాలి. అయినప్పటికీ 9, 10 తరగతులకు కూడా బోధిస్తున్నారు. ప్రస్తుతం జారీ చేసిన పదోన్నతుల షెడ్యూల్‌లో వారిని పక్కకు పెట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం భాషా పండితులు సహాయ నిరాకరణ కార్యక్రమం చేపట్టారు. 9, 10 తరగతుల విద్యాబోధన నిలిపివేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయ నిరాకరణ కొనసాగిస్తామని పలువురు భాషా పండితులు పేర్కొన్నారు. వారి ఆందోళన నేపథ్యంలో 2021లో 8630 పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో 2, 3తో పాటు జీవో 110 కూడా జారీ చేసింది. స్కూల్ అసిస్టెంట్ భాషల పోస్టులను భాషా పండితులతోనే భర్తీ చేయాలని సదరు జీవోలో పేర్కొన్నారు. అమలు జరగకపోవడంతో సహాయ నిరాకరణకు దిగారు. ఎన్నాళ్లు గ్రేడ్-2 భాషా పండితులుగానే ఉండాలని ఆవేదన చెంది ఆందోళన బాట పట్టారు. జాబ్‌చార్ట్ ప్రకారం 6, 7, 8 తరగతులకు మాత్రమే బోధించి 9, 10 తరగతుల బోధన బహిష్కరించేందుకు భాషా పండితుల, పిఇటిల సంయుక్త కార్యచరణ కమిటీ నిర్ణయించింది. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పందించి భాషా పండితుల సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలను సందర్శించిన మంత్రులు

ఖమ్మం, ప్రభాతవార్త

నగరంలోని చారిత్రాత్మక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలను బుధవారం కళాశాల పూర్వ విద్యార్థి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా, అధ్యాపక బృందం మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాలలలోని వివిధ విభాగాలను, గ్రంథాలయాన్ని సందర్శించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కళాశాల విద్యా విభాగంలో మూడవ అతిపెద్ద అటానమస్ కళాశాలగా ఉన్న ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్‌ని సందర్శించడం గొప్ప అనుభూతి నుంచి, ఆనందాన్నిచ్చిందని తెలిపారు. ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వ కళాశాలల్లో వేలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఉత్తమ బోధనతో అందిస్తున్నాయని వెల్లడించారు. కళాశాల గ్రంథాలయం అద్భుతమైన పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షల విభాగం ప్రత్యేకంగా ఉంటటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండటాన్ని, పూర్వ విద్యార్థిగా గర్విస్తున్నానని తెలిపారు. కళాశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తమ కళాశాలను సందర్శించినందుకు మంత్రి నిరంజన్‌రెడ్డికి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బివి రెడ్డి, బుక్ రీడర్స్ క్లబ్ కన్వీనర్ కెయు ఈసి సభ్యులు డాక్టర్ సీతారాం, ఎగ్జామ్ కంట్రోలర్ డాక్టర్ ఎన్ గోపి, లైబ్రేరియనక్ కొండలరావు, అధ్యాపకులు డాక్టర్ జె. రమేష్, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సత్యవతి, పిడి డాక్టర్ బి. వెంకన్న, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యంత ప్రాధాన్యత

## - మణుగూరులో టీడీపీ మాస్టర్‌కప్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1ః

క్రీడలకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, క్రీడల అభివృద్ధి, మౌలిక



న ద ు పా య ా ల కల్పనకు అనేక కా ర్య క్ర మా ల ు నిర్వహిస్తుందని ప్ర భ ు త్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఓల్డ్‌స్టోర్స్ గ్రౌండ్ నందు టీడీపీ మాస్టర్‌కప్ పేరుతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. యువత విద్యతో పాటు క్రీడారంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీఐ ముత్యం రమేష్, ఎస్సై రాజ్‌కుమార్, ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, టోర్నమెంట్ నిర్వాహకులు డాన్స్‌మాస్టర్ ఉమ, బుద్ధరాజు నర్సింహరాజు(నవీన్‌బాబు), మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, ఎడ్ల శ్రీను, రమణ, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన సిబ్బంది కోసం దరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీఓ గౌతమ్‌పోట్రు



భద్రాచలం ప్రభాతవార్త:

2022-23 విద్యా సంవత్సరమునకుగాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచే యుటకు బోధన సిబ్బంది కొరకై అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బంది నియామకం పొందగోరు అభ్యర్థులు డిగ్రీ, పీజీ నందు 55 శాతం మార్కులతో పాటు ఏదైనా యూనివర్సిటీ నుండి బీఈడీ పూర్తి చేసి, టెట్ పాసై ఉండాలని అన్నారు. ఖమ్మం రీజియన్(ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం)లో గల ఖాళీల వివరాలు పిజిటి గణితము-02, పిజిటి భౌతిక శాస్త్రం-02, టిజిటి సైన్స్-01, మొత్తం ఐదు సీట్లు కలవని అన్నారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నకలు విద్యార్హతల ధ్రువపత్రములతో జతపరిచి నేరుగా ఫిబ్రవరి 2 ఉదయం 10 గంటల నుండి ఫిబ్రరి 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము(గురుకులం), ఐటిడిఏ భద్రాచలం నందు కార్యాలయ పని దినాల్లో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫాంఖరీదు రూ.100 అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు ఆధారంగా, డెమో ద్వారా మాత్రమే ఎంపిక చేయబడునని తెలుపుతూ పైన చూపిన ఖాళీల సంఖ్యను తగ్గించుట, పెంచుటకు ఈ ప్రకటన పూర్తిగ రద్దు పరుచుటకు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ భద్రాచలం వారికి పూర్తి అధికారం కలదని తెలుపుతూ.. మహిళా విద్యాలయంలో మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఇంకా ఏమైనా వివరాలు కొరకు 9550730261/9949723291 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరని ఆయన కోరారు.

# అన్యాయంపై ఆవేదన

(మొదటి పేజీ తరువాయి..)

వెలిబుచ్చారు. పార్టీ కోసం కష్టపడే క్యాడర్‌కు న్యాయం చేయకుండా భజన పరులకు పైరవి కారులకు రాష్ట్ర పదవులు, మండల పదవులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన కార్యకర్తల మనో భావాలు దెబ్బతిని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా చేసేలా సీనియర్ నాయకులమని చెప్పుకునే కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దెబ్బతిని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా చేసేలా సీనియర్‌శ్రీ నాయకులమని చెప్పుకునే కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు సీనియర్లమని చెప్పుకునే వారి కంటే గ్రామస్థాయిలో ఎక్కువ మంది సీనియర్ నాయకులు ఉన్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఏ పదవులు ఇచ్చిందని వారు ప్రశ్నించారు. సమావేశంలో రాహుల్ జోడో యాత్ర విజయవంతం అయినందుకు అభినందనలు తెలియజేస్తూ రేపు జరగబోయే రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గడపగడపకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి విజయవంతంగా నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ఎడవల్లి కృష్ణ, నున్న రామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, పైడిపల్లి కిశోర్, రామసహాయం మాధవిరెడ్డి, పోటు లెనినక్, కార్పొరేటర్ ముస్తఫా, మిక్కిలినేని నరేంద్ర, పగడాల మంజుల, సూరపల్లి రామారావు, కట్ల రంగారావు, కొరివి వెంకటరత్నం, గాదె చిన్న కేశవులు, డాక్టర్ శంకర్ నాయక్ భూక్యాదళ్‌సింగ్, లక్కినేని సురేందర్, రావూరి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్‌తో ఒరిగేది ఏమి లేదు..!

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీనన్న సునామీలో ఇప్పుడు పదవులు ఉన్నాయని విర్రవీగుతున్న నేతలంతా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. సస్పెండ్‌తో మాకు ఒరిగేది ఏమీ లేదని, పార్టీ పదవులకంటే పొంగులేటి అదరాభిమానాలే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కట్టే కాలే వరకు మా పయనం శ్రీనన్నతోనే ఉంటుందని తెలిపారు.

# పోడు పట్టాల జారీకి చర్యలు చేపడుతున్నాం : కలెక్టర్

జిల్లాలో పోడుసాగుదారులు పట్టాలు మంజూరుకు 332 గ్రామ పంచాయతీ పరిధిలో 726 హ్యాబిటేషన్ల నుంచి ధరఖాస్తులు స్వీకరించారని అన్నారు. ధరఖాస్తులు చేసిన వారిలో ఎస్టీలు 65,616 మంది, గిరిజనేతరులు 17,725 మంది ఉన్నారని అన్నారురు. పోడు భూములకు పట్టాలు జారీ చేయాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలు, ఆర్‌ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం వచ్చిన క్లెయిమ్స్ ఆధారంగా ప్రతి హ్యాబిటేషన్‌లో క్షేత్రస్థాయిలో కమిటీలు సర్వే, విచారణ నిర్వహించినట్లు చెప్పారు. కొత్తగూడెం, భద్రాచలం డివిజన్లలో హ్యాబిటేషన్ల నుంచి 11532 క్లెయిమ్స్‌కు 30684.29 ఎకరాలకు పోడు పట్టాలు జారీ చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలో చరినచంచినట్లు చెప్పారు. జిల్లా అటవీఅధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణి, ఇల్లెందు ఎఫ్‌డీవో నీరజ్‌కుమార్, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, అటవీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు పినపాక నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

కొత్తగూడెం, ప్రభాతవార్త

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శశ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో గురువారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో జరిగే సమ్మక్క – సారక్క మినీ మేడారం జాతరకు హాజరవుతారని పేర్కొన్నారు. అనంతరం కరకగూడెం మండలంలోని సమత్ బటుపల్లి, పినపాక మండలం సీతంపేట, అశ్వాపురం మండలం మొండికుంట, ఆనందాపురం, బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, సారపాక, సోంపల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటిస్తారని వెల్లడించారు. కావున కార్యకర్తలు, నాయకులుఅధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి కోరారు.

# పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలి

## నిరసనగా జనసేన ఆధ్వర్యంలో భిక్షాటన

స్తంభాద్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు లేవని, ఉన్న కొన్ని పాఠశాలల్లో కూడా పరిశుభ్రంగా లేవని కలెక్టర్, విద్యాశాఖ అధికారికి ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని జనసేన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు స్పందించే వరకు జనసేన పోరాటం చేస్తుందని లేని పక్షంలో భిక్షాటన చేసిన డబ్బుల ద్వారానే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జనసేన జిల్లా నాయకులు మేడబోయిన కార్తిక్, అజయ్, కృష్ణ, దేవేందర్, కొండా పవన్, బాణాల శ్రీకాంత్, ఉత్తమ్ రాజు, మాలిక్, రమణ కుమార్, పుల్లారావు, గంగాధర్, స్రవంత్ పాల్గొన్నారు.

# రద్దీగా ఉండే హోటల్ షెడ్డు కూలింది

## -తప్పిన పెను ప్రమాదం



*మణుగూరు రూరల్, ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం సాయంత్రం శ్వేత మెడికల్, మహబూబ్ హోటల్,రాజేష్ పాన్‌షాప్‌కు ఆనుకొని పైన ఉన్న ఐరన్‌రేకుల షెడ్డు ఆకస్మాత్తుగా కూలింది. నిత్యం రద్దీగా ఉండే మహబూబ్ హోటల్ సాయంత్రం వేళ మూసి ఉండటంతో పెనుప్రమాదం తప్పింది. శ్వేత మెడికల్ పై అంతస్తులో నుండి నిత్యం నీరు కారుతుండటంతో ఆ ప్రదేశంలో తుప్పు పట్టి ఒక్కసారిగా షెడ్డు కూలిపోయింది. ప్రమాదం జరిగి ఉంటే ప్రాణహానీ ఊహించలేమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం మహబూబ్ హోటల్ టిఫిన్‌కు వచ్చిన వారు షెడ్డు పై నుండి ఓ పెద్ద శబ్దం వచ్చిందని అంటున్నారు. ఏది ఏమైన పెద్దప్రమాదం తప్పడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. షెడ్డు కూలడంతో కొంత సమయం విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

## పినపాకలో కంటి వెలుగు కార్యక్రమం

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త* మండల పరిధిలోని పినపాక గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎస్ఐ పి. సతీష్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కంటి వెలుగు కేంద్రంనందు కంటి పరీక్షలు చేయించుకున్నారు. బిల్లుపాడు గ్రామంలో 1317 మందికి కంటి పరీక్షలు చేసి 191 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. పినపాకలో 1237 మందికి కంటి పరీక్షలు చేసి, 340 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. మొత్తం మండలంలో 2557 మందికి కంటి పరీక్షలు చేసి 531 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సతీష్, సీహెచ్ఓ. భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్స్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శులు సుధీర్, సుధారాణి, ఎఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండో ఏఎన్ఎంల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా: భట్టి

*మధిర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :* రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాఖలో పనిచేస్తున్న రెండవ రెగ్యులరైజేష్‌పై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని సీఎల్పీ నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. బుధవారం మధిరలోఇన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భట్టి విక్రమార్కని కలిసిన తెలంగాణా సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనం రాష్ట్రంలో 15ఏళ్ళుగా సెకండ్ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న 3500మందిని జీవో నెంబర్ 16లో చేర్చి రెగ్యురేషన్ చేయించాలని, ఇతర సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై అనుకూలంగా స్పందించిన సీఎల్పీ నేత ప్రస్తుత శాసనసభ సమావేశాలలో ఈ అంశాన్ని సీఎల్పీ నాయకునిగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ జిల్లా నాయకులు తోట రామాంజనేయులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సీహెచవన విజయకుమారి, ఏఎన్ఎంలు కే రాజేశ్వరి, ఎం నాగమణి, విజయలక్ష్మీ, సీహెచవన సునీలారాణి, బి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన పాల్వంచ డీఎస్పీ

*పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:* పాల్వంచ డీఎస్పీగా వెంకటేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరేష్, ప్రవీణ్, శ్రీనివాస్, సంతోష్, రాజేష్‌కుమార్, నాగబిక్షంలు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై కలెక్టర్, ఎమ్మెల్యేకు లేఖ



*పాల్వంచ, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:* పాల్వంచలో అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వెంటనే పరిశీలించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను లేఖ ద్వారా కోరారు. ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండల్‌రావు, విలేఖరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో రైతు మృతి



*పెనుబల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త* గుండెపోటుతో రైతు మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామానికి చెందిన బొమ్మకంటి శ్రీనివాసరావు (49) అనే రైతులకు గుండెపోటు రావడంతో హాస్పటల్‌కు తరలిస్తుండగా మృతిచెందాడు. బుధవారం తన ఇంట్లో కొడుకు పెళ్ళికి లగ్నాల కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా అకస్మాత్తుగా ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబంలో విషాధం అలుముకుంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



*పెనుబల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త* రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ వద్ద ఆగి ఉన్న ఆర్టీసి బస్సుని వెనుక నుంచి తల్లాడ మండలం, ముద్దునూరు గ్రామానికి చెందిన ఇనపనూరి రత్నబాబు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఢీకొట్టడంతో రత్నబాబుకు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాఠశాలకు లక్షల విలువచేసే మెటీరియల్ వితరణ



*కల్లూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త* కల్లూరు మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో బుధవారం ఆ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న టి. సునీత లక్షన్నర విలువచేసే మినరల్ వాటర్, ప్యూరిఫైడ్, కలర్ టీవి, విద్యా సామాగ్రి, ఏకరూప దుస్తులు, స్టడీ మెటీరియల్‌లను బుధవారం పాఠశాలకు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దాత హిందీ ఉపాధ్యాయురాలును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మార్కు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామోదర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్‌ను ఆశీర్వదించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త* తల్లాడ డిప్యూటీ తహశీల్దార్ ఏ. వనజ వివాహం బుధవారం జగిత్యాల సమీపంలో జరగ్గా నూతన వధూవరులను తోటి సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీనుతో పాటు శీలం కోటారెడ్డి, డి.వెంకట్‌లాల్, అంబేద్కర్ తదితరులతో పాటు గిర్దావర్ శ్రీనివాసచారి, ఎస్వో తిరుపతిరావు, సీనియర్ అసిస్టెంట్ సుజాత, సిబ్బంది ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు.




# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను అభినందించిన నూతన ఏఎస్పీ




భద్రాచలం ప్రభాతవార్త:

జనవరి నెల 15 నుంచి 20 వరకు మహారాష్ట్రలో బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కి చెందిన ఇద్దరు క్రీడాకారులు బంగారు పథకలు సాధించారు. 83 కేజీల బరువు ఎత్తి బంగారు పథకాని కైవసం చేసుకున్నారు. 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్‌రావు 65 కేజీల బరువు ఎత్తి బంగారు పథకం సాధించారు. 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణ.జి 90 కేజీల బరువు ఎత్తి ఎనిమిదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ.. సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి.రామిరెడ్డి కఠోర శిక్షణ వల్లనే ఈ విజయం సాధ్యమైందని క్రీడాకారులు తెలిపారు. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో, టెలికాం, పోస్టల్, వంటి సెంట్రల్ గవర్నమెంట్ సెక్టార్లలో జాబ్స్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ జాతీయ స్థాయిలో గెలుపొందిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను, కోచ్ జి.వి.రామిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను ఇంటర్నేషనల్ జరిగే బెంచ్ ప్రెస్ పోటీల్లో కూడా సత్తా చాటి జిల్లాకు క్రీడా పరంగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## క్యాన్సర్ నిర్మూలన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఏఎస్పీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:




భద్రాచలంలో ఒక హృదయం సోషల్ వెల్ఫేర్ సభ్యులు క్యాన్సర్ వ్యాధి వాల్ పోస్టర్లను భద్రాచల ఏఎస్పీ పరితోష్ పంకజ్ చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ఒక్కరు కూడా క్యాన్సర్ బారిన పడకూడదని, ముందస్తు టెస్టులు చేయించుకోవాలని, అలాగే యువత వ్యసనాలకు బానిస అవ్వకూడదని సూచించారు. ముఖ్యంగా స్త్రీలు ముందస్తు టెస్టులు చేయించుకునే అవకాశం వచ్చిందని తెలియపరిచారు. ఒక హృదయం సంస్థ ఈ కార్యక్రమాన్ని చేస్తున్నందుకు ఏఎస్పీ అభినందించారు. సంస్థ అధ్యక్షులు సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదివేల వాల్ పోస్టర్లను అతికించి దీనిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అవకాశం కల్పించిన ఏఎస్పి పరితోష్ పంకజ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పొన్నాల కవిత, సంస్థ కార్యవర్గ సభ్యులు కుమ్మరపల్లి నాగరాజు, పోలీసన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ విద్యార్థులకు స్పెషల్ మెనూ అమలు చేయాలి

### -100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### -ఏటిడీవో నర్సింహారావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎస్‌సీ చదువుతున్న విద్యార్థులకు స్పెషలన మెనో అమలు చేయాలని ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని భద్రాచలం ఐటిడిఏ ఏటీడీవో పూనెం నర్సింహారావు ఉపాధ్యాయులకు తెలిపారు. మండల పరిధిలోని గౌరవరం, మంగవాయిబాడువా, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మెనో, విద్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడుతూ .. ఎస్ఎస్‌సీ పరీక్షలకు ఇంకా 60 రోజుల వ్యవధి ఉందని, 60 రోజులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ప్రతి విద్యార్థి ఎస్ఎస్‌సీ పరీక్షలలలో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ చదువుతున్న విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. గౌరవరం ఆశ్రమ పాఠశాలల్లో ఎస్ఎస్‌సీ చదువుతున్న 28 మంది విద్యార్థులకు గాను 28 మంది,మంగవాయిబాడువా ఆశ్రమ పాఠశాలలో 39 మంది విద్యార్థులకు 39 మంది విద్యార్థులు హాజరైనట్లు ఏటిడివో విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగవాయిబాడువా, గౌరవరం హెచ్.ఎంలు, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయి

### -రిటైర్డ్ ప్రిన్సిపల్ తిప్పన సిద్ధులు

భద్రాచలం, ప్రభాతవార్త :



బాలికలు ప్రణాళిక బద్ధంగా సాధన చేస్తే పరీక్షా ఫలితాలు మంచిగా వస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ 1969 తెలంగాణ ఉద్యమకారులు తిప్పన సిద్ధులు అన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన పరీక్షల సమయంలో ప్రణాళికబద్ధంగా చదువులు అనే అంశంపై సిద్ధులు మాట్లాడారు. పరీక్షల సందర్భంగా సమయం చాలా కీలకమన్నారు. సమయానుకూలంగా వ్యవహరించినట్లయితే సకాలంలో ప్రశ్నలకు సమాధానాలు రాయవచ్చునన్నారు. తద్వారా అత్యధిక మార్కులు కైవసం చేసుకోవచ్చునన్నారు. పరీక్షల భయం పోగొట్టుకోవాలని, చదివిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదివిన విషయాన్ని పదే పేద రాయడం ద్వారా పరీక్షల్లో చక్కని ప్రజెంటేషన్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. బాలికలు ఉన్నత రంగాల్లో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు చక్కని ప్రణాళిక అవసరమన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.దేవదాసు, అధ్యాపకులు, టీచర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తేగడ జాతర ఏర్పాట్లు షురూ

చర్ల, ప్రభాతవార్త :



తేగడ మహాశివరాత్రి జాతర పనులు షురూ అయ్యాయి. ఈ నెల 18,19వ తేదీల్లో జరిగే శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం జాతర ఏర్పాటను వేదోక్తంగా ప్రారంభించారు. బుధవారం ఉదయం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పసుపుకొట్టే కార్యక్రమంతో ఏర్పాట్లు మొదలయ్యాయి. జాతర నిర్విఘ్నంగా జరగాలని ప్రార్థిస్తూ విఘ్నేశ్వర పూజ, విఘ్నేశ్వరునికి బియ్యం కట్టి, ముత్తైదువులు పసుపుకొట్టారు. మహాశివరాత్రి తదుపరి 16వ రోజు వరకు వైదిక్య కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ నెల 17వ తేదీన మహాశివరాత్రి జాతరకు సకల దేవతాహ్వాన లాంఛనంగా, ధ్వజరోహనం జరగనుంది. 18,19 తేదీల్లో తేగడ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో యల్లమందల నాగవేణి, వీరభద్రమ్మ, భవానీ, అరుణ, సౌమ్య, జ్యోత్స్న, పొన్నపు పావని, మద్ది లక్ష్మీభాయ్, కర్రి రమాదేవీ, అవుతు సరోజిని, దొడ్డి వరలక్ష్మి, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు యల్లమందల శ్రావణ్‌కుమార్, భానుప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉపాధికి ఉరేసిన కేంద్ర బడ్జెట్

### -వ్యకాస జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీలపైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా కమిటీ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ జిల్లా వ్యాప్త ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్‌లో రూ.89వేల కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించి 40% నదులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత తప్పుకోవాలని చూడటమేనన్నారు. దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల పనిమీద తీవ్రమైన ప్రభావం పడనున్నదని, గ్రామీణ ప్రాంత పేదలకు ఆహార భద్రతను కల్పించడం కోసం గత సంవత్సరం రూ.2,87,194 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.1,97,350 కోట్లకు తగ్గించిందని ఇది జిల్లాకు కూడా తీవ్ర నష్టం అన్నారు. అంటే సబ్సిడీ బియ్యం గోధుమలు పిండి, పామాయిల్ వంటివి అందించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుతప్పుకో చూస్తున్నట్లు కనిపిస్తున్నదని, రైతులకు అందించే ఇన్పుట్ సబ్సిడి రెండు లక్షల 25 కోట్లు గత బడ్జెట్‌లో కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 1,75వేల కోట్లకు తగ్గించిందని, ఒక్క యూరియాపైననే 15 వేల కోట్లను తగ్గించటం ఆందోళన కలిగిస్తున్నదని, గిట్టుబాటు ధరల గురించి చట్టం తీసుకొస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం మాట వరసకు కూడా మాట మాట్లాడకపోవడం రైతుల మీద ఉన్న కపట ప్రేమకు నిదర్శనం అని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులు,పోడు సాగుదారుల భూ నిర్వాసితుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం మోడీ ప్రభుత్వ కుటిల బుద్ధికి నిదర్శనం అని, విద్యా, వైద్య రంగాలపైన గతం కంటే నామమాత్రంగా రూ.2వేల కోట్లను అదనంగా కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైనటువంటి ఆలోచన గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. తక్షణమే వీటిపైన పునరాలోచన, ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## శ్రీరామభక్తహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీరామభక్త హనుమాన్ వారి దేవాలయంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా 111 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, పాలక మండలి సభ్యులు, భజన భక్తబృందం పాల్గొన్నారు.భీష్మ పితామహుడు హంపశయ్యపై ఉండి దేవతలకు శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం చేసిన రోజు కావున హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగిందని అర్చకులు తెలియజేశారు.

# పొంగులేటి విమర్శలపై బీఆర్ఎస్ నాయకులు ఖండన



***ఎర్రుపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

బోనకల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మీద కేసీఆర్ మీద పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద చేసిన విమర్శలను స్థానిక ఎర్రుపాలెం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్‌లో మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడినారు. అన్నా శ్రీనన్న బోనకల్‌లో పెట్టిన ఆత్మీయ సమావేశంలో నిన్నటిదాకా మీరే దేవుడని పొగిడినని మీరు బోనకల్ ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన విమర్శలు చేయటం మీకు తగదన్న గత నెల రోజులు నాకు కేసీఆర్ దేవుడని చెప్పిన మీరు చెప్పింది నిజం కాదా..? అన్నా మీ స్వార్థం కోసం దేవుడన్న నాయకుడ్ని దెయ్యం అన్నట్లుగా మాట్లాడడం తగదన్న ప్రభుత్వం మీద రైతులకు ఇచ్చే కరెంటు మీద డబుల్ బెడ్ రూం ఇల్లు మీద చేసిన విమర్శలు తగదన్న మీకు మంచిగా ఉన్నప్పుడు కేసీఆర్‌ని పొగడటం ఇవన్నీ కూడా మీ స్వార్థ రాజకీయాలు కావా.... నీకు ఉన్న అభిమానులు కూడా మీరు మాట్లాడిన మాటలకు మనోభావాలను దెబ్బతినడం జరిగింది. మీ స్వార్ధం కోసం పర్టీ పార్టీ మారిన తప్పులేదు. కనీ వేరేపార్టీ నుండి ఇక్కడ ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న కమల్‌రాజుని పార్టీలోకి తీసుకొచ్చి అసెంబ్లీకి పోటీ చేయించి స్వల్ప తేడాతో ఓడిపోయిన కమల్‌రాజుని ప్రజా దారణ లేని నాయకుడిని నీవు ఏలా నిలబెట్టానని మీరు మీకు ఉన్న ప్రజాదారునమైందని ఒక విమర్శ చేసే ముందు వెనకా ముందు మాట చూసి ఇక నుండి మీరు కానీ మీ వెంట ఉండే నాయకులకు కానీ హద్దులు దాటి మాట్లాడవద్దని మీ విజ్ఞత పోగొట్టుకోవద్దఇన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి అన్న శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించడం జరిగింది. మీరు మీ వెంట ఉన్న వారు డబ్బే రాకీయం అనుకుంటే డబ్బుతో పని కానివి చాలా ఉన్నవని ఈ జిల్లాలో మీ కంటే ధనవంతులు ఉన్నారని గుర్తు పెట్టుకోవాలని లౌకింగా మంచితనంగా రాజికీయాలు చేయాలి తప్ప కులాలు, మతాలతో రాజకీయాలు చేయలేరని మీరు అనుకున్నటువంటి సామాజిక వర్గం ఎప్పుడు కూడా ఈ మండలంలో కులాల, మతాలకతీతంగా ఇక్కడ టీఆర్ఎస్ పార్టీ వెనక ఉన్నారని భవిష్యత్తులో కేసీఆర్‌ని జిల్లా పరిషత్ చైర్మన్ గాని జిల్లా పార్టీ అధ్యక్షులు గాని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనవాస్‌రెడ్డి, షక్ర్ మస్తాన్ వలి, ఎంపీటీసీ ఎర్రుపాలెం మండల యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, ఆకుల నాగేశ్వరరావు, కామిశెట్టి పవన్‌కుమార్, ఎంపీపీ శీరిష ఖండన ... అయ్యా కోటా రాంబాబు నిన్న మీరు పెట్టిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యఓడు తాతా మధుసూదన్‌రావు మీద మధిర నియోజకవర్గ ఇన్‌చార్జీ లింగాల కమల్‌రాజు మీద పెట్టిన ప్రెస్‌మీట్ మీకు విమర్శించే అర్హత ఉన్నదా..? గత శాసనసభ ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీలో ఉండి మీ అవకాశవాదం కోసం బీఎల్ఎఫ్ పార్టీలోకి మారి ఈ నియోజకవర్గంలో కులాన్ని అడ్డం పెట్టుకొని పోటీ చేసిన మీరు పోలింగ్ తేదీ నాడు మీరు ఎక్కడ ఉన్నారు...? ఆ రాత్రి ఇక్కడ పోటీ చేసినటువంటి శాసన సభ్యునికి తొత్తులుగా వ్యవహరించి మీరు కులాలతో, మతాలతో రాజకీయాలు చేయలేరని గుర్తుపెట్టుకోవాలని, ఎదుటివారిని విమర్శించే ముందు మీకు అర్హత ఉందో....? లేదో.... తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల ఎంపీపీ దేవరకొండ శీరిష, సగ్గుర్తి కిషక్షర్ బాబు, ఎంపీటీసీ పెద్దగోపరం, దేవరకొండ చిరంజీవి, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దేవరకొండ రవి, మండల నాయకులు బుడిగెల్లిట ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం





***బోనకల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనంలో మన ఊరు – మన బడి నిధుల నుండి మంజూరైన అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల విద్యార్థులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ పాఠశాల పాలకవర్గం, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి తరగతి గదులు పరీక్షించారు. అంనతరం జరిగిన సభలో మాట్లాడుతూ.... రంగులేసిన అంత మాత్రాన పాఠశాల అభివృద్ధి అనుకోలేము. విద్యార్థులకు సరిపడా బోధనా సిబ్బంది ఉండాలని, విద్యాభివృద్ధి అనేది అంచలంచెలుగా జరుగుతుందని, నాడు విద్య లేని వాడు వింత పశువు అనే వాళ్ళమని, ఉచికెలో దిద్దిన దగ్గర నుండి డిజిటల్ క్లాస్ రూం వరకు వచ్చామని, విద్య, వైద్యం అనేది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతని, బోధనా సిబ్బంది లేకుండా విద్యాభివృద్ధి సాధ్యం కాదని, ఇంతటి అవకాశం ప్రభుత్వ పాఠశాలలో ఉంటే కూడా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు వెలుతున్నారంటే అందరూ ఆలోచించాలని, ఆళ్ళపాడు పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఆటు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం ఏక కాలంలో బోధన చేస్తున్నామని సిబ్బంది చెపుతున్నారు. అలా చేయడం వలన విద్యార్దులకు అర్దంకాని పరిస్దితి ఏర్పడుతుంది. అందుకే సరిపడా బోధనా, బోధనేతర సిబ్బంది ఉండాలని, అప్పుడే పాఠశాలల్లో విద్యాభివృద్ధి జరుగుతుంది. పోటీ ప్రపంచంలో పోటి పడగలమని, టీచర్స్‌కి ముఖ్యంగా మీ హక్కుల కోసమె పోరాటం లాగే పాఠశాల బోధనా సిబ్బందినీ నియమించాలని పోరాటం చేయాలని, రైతులు, పెద్దలు తమ కష్టం పిల్లలు చేయకూడదనే వారు వారి పిల్లలను చదివిస్తున్నారని, వివిధ విభాగాల నుంచి ఈ నిధులు సమీకరించారు. నా నిధుల నుండి కూడా పాఠశాలలకు కోటిన్నర నిధులు ఇచ్చానని, భవిష్యత్‌లో డిజిటల్ పాఠశాలలకు కూడా ఇస్తానని, ఆ విధంగా పాఠశాలలు వచ్చేలాగా ప్రయత్నం చేస్తామని, పాఠశాలలకు స్కావెంజర్స్ లు ప్రత్యేకంగా ఉండేలాగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తానని, బాగా చదువుకొని విద్యార్థులందరూ ఉన్నత స్దాయిలో ఉండాలని మనసారా కోరుకున్నారు.




## ఆళ్ళపాడులో గోపాలమిత్ర క్యాంపు విజయవంతం



***బోనకల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

గ్రామంలో జరిగిన గోపాల్‌మిత్ర క్యాంపును సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల డా॥ పి నాగేశ్వరరావు 28 నల్ల పశువులకు, 10 తెల్ల పశువులకు, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, మందులు ఉచితంగా అందించారు. గేద దూడలకు నట్టల మందులు త్రాగించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రైతులు బుంగ లక్ష్మయ్య, మరీదు వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్ పాల్గొన్నారు. పశువైద్య సిబ్బంది గోపాల్ మిత్ర సూపర్ వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగేంద్రకుమార్, గ్రామ గోపాల్ మిత్రులు అశోక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంకులో డిపాజిట్లపై అధిక వడ్డీ




***బోనకల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్, విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడుతూ.... గ్రామీణ వికాష్ బ్యాంకలో ఖాతాదారులకు డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ రేట్లు, 8శాతం ఇవ్వబడుతుంది. ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు అందరూ వినియోగించుకోవాలని, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంక్‌లలో కూడా డిపాజిట్లపై ఇంత గరిష్టమైన వడ్డీ రేట్లు లేవని, బోనకల్ ఏపీజీవీబీ మేనేజర్ పేర్కొన్నారు.

## కాంట్రాక్టు పద్దతిలో వైద్యకళాశాలలో స్పెషలిస్టు ట్యూటర్ పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

***కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:***

జిల్లా వైద్యకళాశాలలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేసేందుకు స్పెషలిస్టు ట్యూటర్ పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. రూ.57,700 ఏకీకృత విధానంతో వేతనం చెల్లించబడుతుందని, మొత్తం 15 పోస్టులకు ఈ నెల 8వ తేదీలోపు అభ్యర్థులు తమ ధరఖాస్తులు అందజేయాలన్నారు. ఎంఎస్సీ మెడికల్ అనాటమీ పూర్తి చేసిన వారు అనాటమీలో ట్యూటర్‌కు, ఎంఎస్‌సీ మెడికల్ బయెకెమిస్ట్రీ పూర్తి చేసిన వారు ఫిజియాలజీలో, బయోకెమిస్ట్‌లో ట్యూటర్‌కు, ఎంఎస్సీ ఫార్మకాలజీ పూర్తి చేసిన వారు ఫార్మకాలజీలో ట్యూటర్‌కు, ఎంఎస్సీ ఫోరెన్సిక్ మెడిసిన్ పూర్తి చేసిన వారు ఫోరెన్సిక్ మెడిసిన్ ట్యూటర్ పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# నిలకడ లేని రాజకీయాలు చేసే నీవా విమర్శలు చేసేది

### పొంగులేటి వర్గం నాయకుడు రాంబాబుపై విమర్శలు

***మధిర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

నిలకడ లేని రాజకీయాలు చేస్తూ పదవుల కోసమే పర్టీలు మారే వారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విమర్శించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొండితోక దయాకర్ బుధవారం పేర్కొన్నారు. మధజరలోని పార్టీ కార్యాలయంలో మండల పట్టణ ముఖ్య నాయకులు బాధ్యులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మధిరలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గం నాయకుడు డా॥కోటా రాంబాబు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మదుపై చేసిన ఆరోపణలు విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాంబాబు తన స్దాయిని మరిచి విమర్శలు చేశాడని అన్నారు. ఎమ్మెల్యే పదవి కోసమే రాజకీయాల్లోకి వచ్చిన నీవు ఇప్పటికీ అదే పదవి కోసం పార్టీ మారెందుకు సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలో ఉంటూ పాటు విధానాలను సిద్దాంతాను విస్మరిస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయ స్వార్ధం కోసం బీఆర్ఎస్ నాయకులను ప్రజాప్రతినిదులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. రాజకీయాల్లో ఎవ్వరికి అంత తెలిగ్గా పదవులు రావని ఓ సిద్దాంతం, నిబద్దత కష్టపడి పనిచేసిన వారే రాజకీయాల్లో రాణిస్తారన్న సంగతి రాంబాబు గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయ విమర్శలు చేసేటప్పుడు తన స్దాయిని గుర్తుంచుకొని విమర్శలు చేస్తే మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, నాయకులు బీవీఆర్, మెండెం వెంకన్న, కౌన్సిలర్ వైవీ అప్పారావు, జేవీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో బీఆర్ఎస్ వర్గపోరు

చం(ద్రుగొండ, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త): మండల బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు ముదురు పాకానికి చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం సభా వేదిక విభేదాల పర్యానికి పరాకాష్టగా నిలిచింది. పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తనపై చేసిన విమర్శలను ఎంపీపీ పార్వతి ప్రస్తావించారు. నాపై విమర్శలు చేసేందుకు మీరెవరు... నేను బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి ఎంపీపీగా ఎన్నికయ్యాను. మీరు మధ్యలో వచ్చారు.



అంటూ పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఓ సొసైటీ డైరెక్టర్‌పై ఎంపీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఓ గిరిజన మహిళను కాబట్టే తనను చులకనగా చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం తనకు ఇవ్వకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు., అయినా నా పంచాయతీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుతో మీకెందుకు మధ్యలో ఇకనైనా మీ హద్దుల్లో ఉండండి అంటూ ఆమె ఆవేశంగా హెచ్చరించారు. తర్వాత మాట్లాడుకుందాం అంటూ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రసూల్ ఆపే ప్రయత్నం చేయగా... నువ్వు కూడా నాపై విమర్శలు చేశావంటూ ఎంపీపీ బదులిచ్చారు. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని పార్వతి తేల్చిచెప్పారు.

## అంకెల గారడీగా బడ్జెట్

**- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు సురేందర్**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ పెట్టుబడి దారులు, రాయితీల కోసం, పెద్దపీట వేశారని, ఇది అంకెల గారడీ బడ్జెట్ అని, పేదల ప్రయోజనాలను కేంద్రం విస్మరించిందని ఎన్‌డీ జిల్లా నాయకుడు కందగట్ల సురేందర్ తెలిపారు. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, జాతి ప్రయోజనాలు మర్చి కార్పోరేట్ పెట్టుబడిదారులకు మేలు చేసే బడ్జెట్‌గా ఉందని ఘాటుగా విమర్శించారు.

## సామాన్య ప్రజలకు మేలు చేకూరే విధంగా బడ్జెట్

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని విధాల సామాన్య ప్రజలకు మేలు చేకూరే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. ట్యాక్స్ విషయంలో ఆదాయ పరిమితి పెంచి సామాన్యులకు ఊరట కలిగించే విధంగా చేశారు. ముఖనయంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. ముఖ్యంగా సింగరేణికి భారీగా నిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## డైరెక్టర్లను సన్మానించిన బీఎంఎస్ నాయకులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



సింగరేణిలో బుధవారం నాడు డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లను బీఎంఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. డైరెక్టర్ (ఆపరేషన్స్)గా ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ)గా బాధ్యతలు చేపట్టిన జి.వెంకటేశ్వర్‌రెడ్డిలను వారివారి ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, పవన్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, ఎం.శ్రీనివాస్, ఐ.నాగేశ్వరరావు, నిర్మల, అల్లి ప్రకాష్‌రావు, నర్సయ్య, ఉదయ్ కుమార్, రాజమొగిలి, గుర్రం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లలను ఆక్రమించిన దుకాణాలు తొలగించాలి

**- పంచాయితీ కార్యదర్శి ఇబ్రహీం**

ములకలపల్లి, ఫిబ్రవరి 31 (ప్రభాతవార్త :



నిబంధనలకు విరుద్ధంగా రోడ్లలను ఆక్రమించిన పక్క నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణా లనుతొలగించాలని పంచాయితీ కార్యదర్శి ఇబ్రహీం అన్నారు. బుధవారం ఆయన జగన్నాధపురం ప్రధాన సెంటర్లో రోడ్డుకు ఇరు వైపుల రోడ్లపై పక్క నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వ హిస్తున్న వారికి నోటిసులు అందజేశారు. మెయిన్ రోడ్డు మధ్య నుండి 25 అడుగుల అవతల వరకు దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నోటిసులు అందిన మూడు రోజులలోపు ఆక్రమణ దారులు దుకాణాలను జరుపకపోతే పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేసి మీపై చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

## డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో భాగంగా కొత్తగూడెం డీఎస్పీగా అబ్దుల్ రెహమాన్ బాధ్యతలు స్వీకరించారు. 1995 బ్యాచ్‌లో ఎస్సై గా భర్తీ అయి వరంగల్ జిల్లాలోని గూడురు, మహబూబాబాద్, సుబేదారీ, సీరోలు, చెన్నారావుపేట, కే సముద్రం, మరిపెడ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించి 2019వ సంవత్సరంలో సీఐగా పదోన్నతి పొందారు. సీఐగా ములుగు, వరంగల్ ఎస్‌బీలో పనిచేశారు. అనంతరం 2021 సంవత్సరంలో డీఎస్పీగా పదోన్నతి పొంది వరంగల్ ఏసీబీలో పనిచేస్తూ బదిలీపై కొత్తగూడెం డీఎస్పీగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):




సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను బుధవారం సింగరేణి డైరెక్టర్ బలరాం, సంక్షేమ సంఘం అధ్యక్షుడు బానోత్ కర్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్స్‌గా పదవితో పాటు అధనంగా డైరెక్టర్ (పా)గా పదవిని స్వీకరించిన సందర్భంగా వారిని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అదే విధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు గుగులోత్ కోదండరాం, హీర్యా, వెంకటస్వామి, వాంకుడోత్ శివ, బానోత్ హాతీరాం, భూక్యా భీముడు, రమేష్, మోహన్‌రావు, మాలోత్ బాలు, నరేష్, రమేష్, జైపాల్, వీరన్న, బోడా శివ, సునేష్, ఆంగోత్ రవి, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



## వర్క్‌షాప్ ఉద్యోగులను కలిసిన టీబీజీకేఎస్ నేత

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్ ఉద్యోగులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలిశారు. బుధవారం హెచ్‌వోడీ టి.శ్రీకాంత్‌తో మాట్లాడారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. టెక్నీషియన్స్, ఫిట్టర్స్, ఎలక్ట్రీషన్స్, హెల్పర్లు, పంపు సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్లలో ఖాళీలు ఇవ్వాలని అన్నారు. జేవీఆర్‌వోసీ బ్రేక్ డౌన్ వర్క్స్, బంకర్లు, గేర్ బాకునసలు, కట్టర్ డ్రమ్ములు ఎంతో నైపుణ్యతతో రిపేరింగ్ చేసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, కేవీ రెడ్డి, జయరాజ్, పీఆర్‌సీ రెడ్డి, శ్రీమన్నారాయణ, కొప్పుల కుమార్, మోహన్, సమ్మయ్య, గోపాల్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, కనకయ్య, శ్రీహరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అందరూ స్థానిక నటీనటులే... మా సినిమాను ఆదరించండి

పాల్వంచ, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెం సినిమాను స్థానిక నటీనటులతోనే రూపొందించడం జరిగిందని... అందరూ ఆదరించాలని సినిమా ప్రమోషన్‌కోసం వచ్చిన నటీనటులు కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు సినిమా గురించి వివరాలు వెల్లడించారు. నిరుద్యోగ సమస్యకు సంబంధించి చిత్రీకరించడం జరిగిందని అన్నారు. ఈ సినిమాలో అన్ని రకాల ఎమోషన్స్‌ను బ్యాలెన్స్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జైదీప్, డీవోపీ శ్రీకాంత్ అర్పుల, నటులు వంశీ ఊటుకూరి, శరత్ బరిగెల, వినీత్ కుమార్, విజయ్ మచ్చ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ

పాల్వంచ, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును పాల్వంచ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాన్ని అందించారు. శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలు గుడిసెలు వేసుకున్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వాలి

**- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక, ఆదివాసీ గిరిజన సంఘాలు**

చుంచుపల్లి, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: సర్వే నంబర్ 137/1 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణాలు ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం





రాష్ట్ర అధ్యక్షుడు, ఇంటి స్థలాల పోరాట కమిటీ నాయకులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు వెంకటేశ్వరకాలనీ నుంచి చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఇంటి స్థలం, ఇండ్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం భూమిల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే అభివృద్ధి కాగితాల్లో ఉందని విమర్శించారు. ప్రజలకు ఇండ్లు, విద్య, భూమి, వైదనయం అందినప్పుడే నిజమైన అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్, అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, వీరన్న, ఐ.లక్ష్మీ, ఈసం రాంబాబు, బాలకృష్ణ, ప్రేం కుమార్, జబ్బా సంధ్యారాణి, రాము, సిద్దెల రాములు, పూజారి నాగమణి, వీరమ్మ, రామకోటమ్మ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని కాలేజీలో రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం సినిమా ప్రమోషన్

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం సినిమా ఈ నెల 3న రిలీజ్ అవుతున్న సందర్భంగా సినిమాలో నటించిన యువ నటులు సినిమా ప్రమోషన్ కోసం కొత్తగూడెం బస్టాండ్‌లోని ప్రియదర్శిని కాలేజీలో మూవీ ప్రమోషన్ నిర్వహించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ... యువ నటులు మాట్లాడుతూ... ఈ సినిమా ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం ఎలాంటి ఇరకాటంలో పడతారని, అనే సామాజిక కథాంశంతో రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం సినిమాను తెరకెక్కించినట్లు చెప్పారు. ఈ సినిమా కథాంశం అంతా 2009లో జరిగిన ఓ జాబ్ స్కాం చుట్టూ నడుస్తుందని, ఓ అవకాశం వల్ల వారు ఎలాంటి చిక్కుల్లో పడతారు... ఆ పరిస్థితుల్లోంచి బయట పడతారనే ఆసక్తికర సన్నివేశాలతో ఉండబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జైదీప్ విష్ణు, రైటర్ సంతోష్, డీవోపీ శ్రీకాంత్ అర్పుల, నటీనటులు వంశీ ఊటుకూరి, శరత్ బరిగెల, వినీత్ కుమార్, విజయ్ మచ్చ తదితరులు పాల్గొన్నారు.



## గువ్వల బాలరాజు ఖబడ్దార్

**- ఆర్ఎస్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కి క్షమాపణ చెప్పాలి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యల ను ఉపసంహ రించుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీతో వంద కోట్లకు బేరమాడి అడ్డంగా దొరికిన దొంగ బాలరాజు అని, అటువంటి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రవీణకుమార్ సార్ కోసం మాట్లాడే స్థాయి కూడా కాదని తెలుసుకుంటే మంచిదని హితవుపలికారు. రాష్ట్రంలో ప్రవీణ్‌కుమార్ సార్ బీఎస్పీ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలా మాట్లాడుతున్నారని, ఇది సరైంది కాదన్నారు. పెద్దవాళ్లను విమర్శిసేనత పెద్ద నాయకుడిని అయిపోతాననుకుంటే అది వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లపుడి ప్రవీణ్ కుమార్, కేతిని కుమారి, లలిత, సరోజ, అనిల్, హరికృష్ణ పాల్గొన్నారు.

## డైరెక్టర్లను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో నూతనంగా డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిని ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. త్యాగరాజన్, ఆల్బర్ట్ పాల్గొన్నారు. అదే విధంగా డైరెక్టర్(పా)గా బాధ్యతలు చేపట్టిన బలరాంను ఐఎన్‌టీయూసీ నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు.

## కేసీఆర్, కేటీఆర్‌లపై విమర్శలు చేస్తే సహించేది లేదు

జూలూరుపాడు, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌ల ఆదేశాల మేరకు బుధవారం జూలూరుపాడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివిధ ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సభలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్‌ని కేటీఆర్ చేసిన



అభివృద్ధి చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే వివిధ పార్టీల నుంచి అనేక మంది బీఆర్ఎస్‌లో చేరారని, అంతేకానీ తన వల్లే ఖమ్మం జిల్లాలో చేరికలు జరిగాయని పార్టీ పటిష్టంగా మారిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, నున్నా రంగారావు, ఎస్కే మైబు, కిషన్ లాల్, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, మోదు గు రామకృష్ణ, పనితి వెంకటేశ్వర్లు, దేవరకొండ కిరణ్, యల్లంకి పుల్లయ్య, మాసినేని సత్యం, తిరుపతి, ప్రభాకర్, బోడా కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ జర్నలిస్టు యతిరాజ్‌కుమార్‌కు నివాళులర్పించిన కూనంనేని

జూలూరుపాడు, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



సీనియర్ జర్నలిస్టు యతిరాజ్‌కుమార్ మృతి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని యల్లంకి గార్డెన్స్‌లో జరిగిన రాజ్‌కుమార్ సంతాపసభలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమసనయలు తన మీడియా ద్వారా ప్రభుత్వానికి, అధికారులకు దృష్టికి తీసుకొస్తూ పరిష్కారం కోసం తన వంతు కృషి చేసే రాజు మరణించడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో సాబీర్‌పాషా, వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, చింతా స్వరాజ్‌రావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, తూము కోటయ్య, పగడాల అఖిల్, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ



కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: డీఎస్పీల బదిలీల్లో భాగంగా సత్తుపల్లి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న రెహమాన్ బదిలీపై కొత్తగూడెం డీఎస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా బుధవారం నాడు కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



కొత్తగూడెం డీఎస్పీగా రెహమాన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా నియమితులైనట్లు చెప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రమాదంలో గాయపడిన బొగ్గుముతా కార్మికున్ని పరామర్శించిన ప్రభుత్వవిప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:*



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మణుగూరు మండలం శాంతినగర్‌కు చెందినబొగ్గుముతా కార్మికుడు కనుకూర్తి శ్రీను ను బుధవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కత్తి రాము తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:*




అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్నింటా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం మండలం ముస్లిం మైనార్టీ నాయకులు, మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అన్నిరకాలుగా కృషిచేస్తుందని, మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మైనార్టీల కోసం రాష్ట్రప్రభుత్వం గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటుచేసిందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా నూతన జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం రాంచందర్‌ను బుధవారం మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మేడారంకు బస్సు సర్వీసు ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:*

ఈ నెల 2 నుంచి శ్రీమేడారం సమ్మక్క-సారలమ్మ మినీజాతరకు మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బస్సు సర్వీసులు ప్రారంభించనున్నట్లు డిపోమేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు సురక్షా బస్టాండ్ నుంచి ప్రతీరోజు ఉదయం 8గంటలకు బస్సు బయల్దేరి వెళుతుందన్నారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల భక్తులు ఈ సౌకరాన్ని ఉపయోగించుకోవాలని, 30 మంది ప్రయాణికులు ఒక్కచోట ఉన్నట్లయితే అక్కడికే బస్సు సర్వీసును పంపడం జరుగుతుందన్నారు. భక్తులు ఉదయం 8గంటలకు బయల్దేరి వెళ్లి మొక్కులు చెల్లించుకొని తిరిగి అదే బస్సులో వచ్చే విధంగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పూర్తివివరాలకు 7382856660, 7382857393 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కేంద్రం బడ్జెట్ కార్పోరేట్, బీజేపీ పాలిత రాష్ట్రాల బడ్జెట్

**- నిరుద్యోగం, రైతాంగం, విభజన హామీలను పూర్తిగా విస్మరించారు**

**- బడ్జెట్‌లో విద్య, వైద్యం, రైతులు, సామాన్యులకు తీరని అన్యాయం**

**- కేంద్రం బడ్జెట్‌పై సర్వత్రా విమర్శలు**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*

కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు, బీజేపీ పాలిట రాష్ట్రాలు, ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల కోసం ప్రవేశపెట్టి బడ్జెట్‌గానే ఉంది. ఈ బడ్జెట్ వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి ఉపయోగం లేదు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగులు, రైతాంగ సంక్షేమానికి సంబంధించిన అంశాలను పొందుపర్చకపోవడం సరైందికాదు. ధాననయం కొనుగోలు ప్రోత్సాహాన్ని తగ్గించి క్రాప్ ఇన్సూరెన్స్‌కు కోత పెట్టడంతో పాటు మార్కెట్‌లో రైతుల ఉత్పత్తులకు బడ్జెట్‌లో కోతలు పెట్టి రైతాంగానికి అన్యాయం చేశారు. ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొదుపుర్చకుండా యువతను నిరాశపర్చారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటి లాంటి రాష్ట్ర విభజన హామీల విస్మరించారు. జీఎస్టీలో రాష్ట్రాలకు రావాల్సిన వాటాల పెంపుదలకు సంబంధించి ప్రస్తావన లేకపోవడం దుర్మాగర్గమైంది.

**- బడ్జెట్‌లో తీవ్ర నిరాశ కలిగించింది : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఊరిస్తున్న కొవ్వూరు రైల్వేలైన్ విషయంలో ఈ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు జరగలేదని విమర్శించారు. బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించారు. ఈ బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన నిధులు తూతూ మంత్రంగానే ఉన్నాయని, బయ్యారం ఉక్కు గనుల ప్రస్తావన లేదని, ఎక్కడ కూడా విభజన చట్టం హామీల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. యూరియాకు 30 వేలకోట్లు తగ్గించడం వల్ల వ్యవసాయ రంగం కుదేలు అయ్యే ప్రమాదం ఉందని, ఉపాధిహామీ పథకానికి 13 వేల కోట్లను తగ్గించారని, దీనిపై గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.

**- కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీలకు అన్యాయం చేశారు : మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌పాషా**



భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనార్టీ మంత్రిత్వ శాఖకు కేవలం రూ.3097.60 కోట్లు కేటాయించి మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేశారు. మైనార్టీలను ఆర్థికంగా విద్యాపరంగా, తొక్కి పెట్టాలనే ఉద్దేశ్యంతో మైనార్టీ ఉపకార వేతనాలను రద్దు చేయడంతో పాటు మౌలానా ఆజాద్ యూనివర్సిటీ గత కొన్నేళ్లుగా అందిస్తున్న ఫెలోషిప్‌ను కూడా రద్దు చేయడం జరిగింది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పథకం కూడా మైనార్టీలకు అమలుకు నోచుకోలేదు.

**- ప్రభుత్వ రంగానికి కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవు: సాబీర్‌పాషా, సీపీఐ జిల్లా కార్యదర్శి**



ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవు. మొత్తంగా ఈ బడ్జెట్‌లో పేదలను కొట్టి అదాని, అంబానీల లాంటి కార్పోరేట్ దిగ్గజాలకు పంచిపెట్టే విధంగా రూపొందించారు. ఈ బడ్జెట్ వల్ల అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొదుపుర్చకుండా యువతను నిరాశపర్చారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటి లాంటి రాష్ట్ర విభజన హామీల విస్మరించారు.

**- అన్ని వర్గాలకు అన్యాయం చేశారు : ఎడవల్లి కృష్ణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశకు గురి చేసింది. అసలు రైతుల ఊసే లేదు. రైతులకు, విద్యా, వైద్య రంగాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాయితీల కోసం, పెద్దపీట వేశారని, ఇది అంకెల గారడీ బడ్జెట్ అని, పేదల ప్రయోజనాలను కేంద్రం విస్మరించిందని ఎనీనడ జిల్లా నాయకుడు కందగట్ల సురేందర్ తెలిపారు. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, జాతి ప్రయోజనాలు మర్చి కార్పోరేట్ పెట్టుబడిదారులకు మేలు చేసే బడ్జెట్‌గా ఉందని ఘాటుగా విమర్శించారు.

# ఆదివాసీల సంప్రదాయం..సమ్మక్క జాతర

**ఇతర రాష్ట్రాల నుంచి చిరుమళ్ల చేరుకున్న ఇలవేల్పులు**

**వీర వనితలు సమ్మక్క,సారలమ్మలు..**

**చందాలింగయ్య దొర**



*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో నేటి నుంచి నిర్వహిస్తున్న శ్రీసమ్మక్క,సారలమ్మల జాతరలో భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయకమిటి తెలిపింది. ఆదివాస ఆరాధ్య దైవంమైన సమ్మక్క,సారలమ్మ ఈ జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి చిరుమళ్ల గ్రామంలో న్విహిస్తారు. జాతర పూర్తిగా భిన్న సంస్కృతి సంద్రాయాల సమ్మేళనంగా కనిపిస్తుంది. గిరిజనులు, ఆదివాసీలు, ఆదీవాసేతరులు, ప్రకృతి జీవన విదానాలను ఈ జాతరలో తెలుకుంటారు, ఒక రకంగా చెప్పాలంటే ఈ జాతర ఆదివాసీల సాంప్రదాయాల ప్రకారం జరుగుతుంది. కానీ ఈ సారి చిరుమళ్లలో పెద్దఎత్తున నిర్వహించాలని, ఈ జాతరకు రాష్ట్రంలోని దాదాపు 100 ఇలవేల్పులకు ఆలయ కమిటీ ఆహ్వానాన్ని పంపింది. వీరి ఆహ్వానం మేరకు ఇతర రాష్ట్రాల కు చెందిం న దాదాపు 60 ఇలవేల్పు లు ఇప్ప టికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి వరకు మిగత ఇలవేల్పులు కూడా చేరుకుంటాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల దీవెనలు పొందాలని తెలిపారు.



**పూర్తి సదుపాయాలు కల్పిస్తున్నాం ఆలయ కమిటీ సభ్యులు చందా లింగయ్య దొర**

సమ్మక్క జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భక్తులు నేరుగా అమ్మవార్లను దర్శించుకొని సులవుగా వెళ్లే విధంగా సదుపాయాలను కల్పిస్తున్నాం. గద్దెల వైపుకు వెళ్లే దారులను ఇప్పటికే సిద్ధం చేశాం భక్తులకు ఇబ్బంది కలగకుండా మావాలటీర్స్ చూసుకుంటారు. షావుల నిర్వాహణకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేశాం. త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాం. పారిశద్ధ్యం పనుల కోసం ప్రత్యే బృందాలను ఏర్పాటు చేసి జాతర ప్రదేశం శుభ్రంగా ఉండేలా చూస్తున్నాం..

# విద్యార్థుల్లో సృజనాత్మకతను గుర్తించాలి

## పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్



ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :

లక్ష్య సాదనకు కఠినంగా శ్రమించాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణంలోని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ హైస్కూల్‌ను చైర్ పర్సన్ హృదయ మీనన్‌తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఉద్దేశ్యంతో చదువులతో పాటు ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పతాకాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... పిల్లల అభిరుచిన గుర్తించి చిన్న వయస్సు నుంచి వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకొని వారు కోరుకున్న రంగాలల్లో రాణించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. తద్వారా బావితరాలలో ఉన్నత శిఖరాలను సులువుగా చేరవచ్చన్నారు. పాఠశాల స్దాయి నుంచి మానసిక ఒత్తిడి లేకుండా మనశాంతితో కాలం గడిపేలా చూడలని సూచించారు. నిత్యం చదువులో మార్కుల కోసం కుస్తీనే కాకుండా ఆటపాటలకు సాహిత్య కళలలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులలో ఉండే నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సాహం అందిస్తామనని అన్నారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేవారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ డిసీపీ కుమారస్వామి, ఆర్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏస్‌బిఐటీలో ఎంటర్నెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ పై శిక్షణ

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్ప్రెన్యుర్ షిప్ డెవలప్ మెంట్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిధులుగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా పరిశ్రమల శాఖాధికారి కె అజయ్‌కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ సాగరిక, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి మీనాక్షిలు హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎంబిఏ విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చదువు పూర్తి అయిన తర్వత వారు ఉద్యోగ అన్వషణలో వెళ్ళకుండా సొంతంగా ఒక పరిశ్రమను ఏర్పాటు చేసుకుని తనతో పాటు మరికొంత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించవచ్చన్నారు. ఈ సందర్భంగా అతిదులు పరిశ్రమ స్దాపించేందుకు దానికి అనుసరించాల్సిన విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదే విధంగా ఆయా రంగాలలో ఎంఎస్ఎంఈ ఆర్థిక సహాకరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లావణ్య, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రి, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా॥ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు డ॥ ఎన్‌వీవీ శివప్రసాద్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జి రవీంద్రనాయక్, జి ప్రవీణ్‌కుమార్, ఎంబీఏ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

**-యువత, విద్యార్థులకు మొండి చెయ్యి**

**-బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోహైల్‌పాషా**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరిని నిరాశపరిచిందని బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షుడు సోహైల్‌పాషా విమర్శించారు. ప్రైవేటు సంస్థల అభివృద్ధి కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందని, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో వివరించలేకపోయిందని, ఆర్థిక వ్యవస్థ పురోగమనం కంటే తిరోగమనమే బడ్జెట్‌లో నకు కనిపిందని, ఎక్కైడైనా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేసిన లేదా భర్తీ చేశామన్న విషయం కానీ, అదేవిధంగా యువతకు ఉపాధి కల్పిస్తామన్న విషయం కానీ, నిధులు కేటాయిస్తామన్న విషయం కానీ ప్రస్తావనకు తీసుకురాలేదని మండిపడ్డారు. విద్య, ఉపాధి రంగాలకు ఎటువంటి ఉపయోగకరం లేని బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంపై యువత విద్యార్థుల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారని, ఎటువంటి ఆశలు కానీ ఎటువంటి అభివృద్ధి కానీ చేసి చూపిస్తామన్న దాఖలాలు లేకుండా బడ్జెట్ ప్రవేశం జరిగిందని అన్నారు. కేవలం అంకెల గారడితో అన్ని వర్గాల వారిని మభ్యపెట్టి తమ బడ్జెట్ ప్రవేశపెట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు అన్ని ప్రభుత్వ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని, దీని ద్వారా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కొత్త నవోదయల ఏర్పాటు, అదేవిధంగా కొత్త కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు వాటికి సంబంధించిన నిధులు విడుదల బడ్జెట్‌లో కనిపించలేదని అన్నారు.

# యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

కరకగూడెం,ప్రభాతవార్త

రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో మండల పరిదిలోని క్రీడా కారులకు కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య చేతుల మీదుగా బుధవారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, పినపాక శాశన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని 16 పంచాయతీలలో



ఉత్సాహవంతులైను క్రీడా కారులను ఎంపిక చేసి వారికి 32 వాలీబాల్స్, నెట్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా ప్రతిభ కనబరచిన క్రీడ కారలుకు బీఆర్ఎస్ ప్రభుత్వ అండగా ఉంటుందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం. చిరుమళ్ల సర్పంచ్ పాయం నర్సింహారావు, రఘునాధపాలెం సర్పంచ్ పోలెబోయిన నర్సింహారావు, కన్నాయిగూడెం సర్పంచ్ భూక్య భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య (లోటస్) పాఠశాలలో సస్యభారత్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :



స్థానిక ముస్తఫా నగర్‌లో శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సస్యభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు గ్రామీణ వ్యవస్థ మీద రైతుల సాదక బాధలు, చిత్రాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. నేటి కాలంలో కూడా పల్లె సీమలో రైతుల యొక్క గొప్పతనం మీద విద్యార్థుల ఆలోచనలు అందర్నీ అబ్బురపరిచేలా చేసింది. పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని, విద్యార్థులు మరొకసారి నిరూపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన సందీప్ మాట్లాడుతూ.... రైతుల గురించి వివరించిన శ్రీచైతన్య విద్యార్థులలో ఉన్న ప్రజ్ఞా పాఠవాలను ఎంతగానో మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజీఎం చేతన్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీన్ ప్రవీణ్, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి వారి సేవలో రేగా

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణకు బాటలు వేస్తూ సంక్షేమంలో అభివృద్ధిలో మన తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయరారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. రైతులు అంతా పాడిపంటలతో విరిసిల్లాలని, అందరు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# సంక్షేమ బోర్డుకి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం భద్రాచలం పట్టణ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో బత్తుల నర్సింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ భద్రాచలం పట్టణ కార్యదర్శి బి.సాయికుమార్ పాల్గొని సంక్షేమ బోర్డుకు రావాల్సినటువంటి నిధులను కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కార్మికులకు నష్టం జరిగిన వెంటనే తనకు అందవలసిన సంక్షేమ బోర్డు నుంచి వచ్చే నష్టపరిహారం జాప్యం జరగకుండా వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా భద్రాచల పట్టణంలో ఇసుక కొరత వల్ల భవన నిర్మాన కార్మిక రంగం పూర్తిగా నష్టపోయిందని భ్రుత్వం వెంటనే భవన నిర్మాణ రంగ కార్మికులను ఆదుకుని వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఏఐటీయూసీ పట్టణ గౌరవ అధ్యక్షులు మారెడ్డి శివాజీ, ఎస్వీబీఎస్ నాయుడు, రామారావు, గురవయ్య, వెంకన్న, రామకృష్ణ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




## దివ్యాంగుడికి ఆర్థికసాయం అందజేసిన గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్

అశ్వాపురం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త.



మండలపరిధిలోని జగ్గారం గ్రామానికిచెందిన పిండి వీరయ్య అంధుడు కావడంతో అతని ఇంట్లోవున్న మరుగుదొడ్డి,స్నానపుగది పూర్తిగా ధ్వంసం కావడంతో పునర్నిర్మాణానికి తగిన ఆర్థికస్తోమత లేక గౌతమీ స్ఫూర్థి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన వారు 25వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడానికి అంగీకరించి,ఆగస్టు15న అడ్వాన్స్‌గా 10వేల రూపాయలు అందజేశారు.నిర్మాణపనులు పూర్తి చేసుకొని బుధవారం మరల ఆయన ఫౌండేషన్‌ను ఆశ్రయించగా 15500రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం రాంబాబు,ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య,ఆర్ నాగేష్,మేస్త్రీ తోట వెంకట్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నూతన కార్యవర్గం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ మణుగూరు మండల మూడవ మహాసభను బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మణుగూరు మండల అధ్యక్షులుగా సాగర్, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా అఖిల్‌తేజ, సాగర్, సంపత్‌లతో పాటు 19మందిని కార్యవర్గ సభ్యులుగా, మరో ఏడుగురిని కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిశాల రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరరెడ్డికి సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి సింగరేణి సంస్థ డైరెక్టర్(పీఅండ్‌పీ)గా పదోన్నతి పొంది వెళుతున్న సందర్భంగా బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా హెచ్ఎంఎస్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. హెచ్ఎంఎస్ సంఘం ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత, అజార్‌ఖాన్, సతీస్, కనకయ్య, కుమారస్వామి, విజయ్‌కుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రేగాను సన్మానించిన మండల ముస్లిం మైనారిటీ కమిటి

అశ్వాపురం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త.



మండల ముస్లిం మైనారిటీ నూతన కమిటిని ఎన్నుకున్న సందర్భంగా గురువారం వారు మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ కమిటి మండల అధ్యక్షులు షేక్ బషీర్ మాట్లాడుతూ మండలంలోని ఈద్గా మరియు ఖబర్‌స్థాన్ స్థలాలు కబ్జాకు గురయ్యాయని, మండలకేంద్రంలోని ఈద్గాకు ప్రహారీ నిర్మాణం, షాదీఖానా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.స్పందించిన రేగా ఆక్రమణకు గురైన భూములను తిరిగి ఇప్పిస్తానని,ప్రహారీ,షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు కమిటిసభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నయీమ్,సయ్యద్ మస్తాన్,అబ్దుల్ బారి,ఎం.డి అడ్దుల్ అజీజ్,షేక్ జానీ,షేక్ బాజీ,షేక్ సత్తార్,షేక్ అమర్,ఎం.డి అబ్దుల్ అహ్మద్,సయ్యద్ యాకూబ్ అలీ,షేక్ జిలాని,షేక్ చాంద్ పాషా,సయ్యద్ బాజీ బాబా,ఎం.డి జావెద్,షేక్ ఖలీల్ షేక్ గంజి సాహిద్,షేక్ ముస్తఫాషేక్ అన్సారి,ఇమ్రాన్,షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

## సమిష్టికృషితో సంస్థ పురోభివృద్ధికి పాటుపడదాం

**- మణుగూరు ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన దుర్గం రాంచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:



సింగరేణి సంస్థ పురోభివృద్ధికి సమిష్టికృషితో పాటుపడదామని మణుగూరు ఏరియా నూతన జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తి, రవాణాలో యావత్ సింగరేణిలోనే మణుగూరు ఏరియాకు మంచి గుర్తింపు ఉందన్నారు. అదే స్ఫూర్తితో యావత్ సింగరేణిలో ఏరియాను ప్రత్యేక స్థానంలో నిలుపుదామన్నారు. ఏరియా అధికారుల అందరి తోడ్పాటుతో, కార్మిక సంఘాల నాయకులు సహకారంతో బొగ్గు ఉత్పత్తిలో రికార్డు సృష్టిద్దామన్నారు. తొలుత ఏరియా అధికారులు నూతన జీఎంకు పుష్పగుచ్చాలతో సాదరంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నర్సి రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, వెంకటరమణ, వెంకట్రావు, సలగల రమేష్, శ్రీనివాసరావు, వెంగళరావు, శ్రీనివాసమూర్తి, సీహెచ్.శ్రీనివాస్, అనురాధ, ప్రసాద్, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, బాబుల్‌రాజ్, సాయిల సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన న్యాయవాది కందిమళ్ల నర్సింహారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:



ఇటీవల మణుగూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన సందర్భంగా న్యాయవాది కందిమళ్ల నర్సింహారావు బుధవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, గణేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలవారు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలోచేరిన వారందరికీ రేగా గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కుడితిపూడి కోటేశ్వరరావు, ఈరెల్లి సత్యనారాయణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియా రికార్డుల పరంపర కొనసాగాలి

**- పదోన్నతి పొందిన ఏరియా జీఎం వెంకటేశ్వరరెడ్డికి ఆత్మీయ సన్మానం**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:



మణుగూరు ఏరియా బొగ్గుఉత్పత్తి, రవాణాలో రికార్డుల పరంపర భవిష్యత్తులోనూ కొనసాగించాలని, సింగరేణి సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)గా పదోన్నతి పొందిన ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు బుధవారం ఏరియా అధికారుల ఆధ్వర్యంలో పదోన్నతిపై కార్పోరేట్‌కు వెళుతున్న జి.వెంకటేశ్వరరెడ్డిని ఏరియా అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు సంస్థ అభివృద్ధి కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలన్నారు. లక్ష్యం ఎంత కష్టతరమైనప్పటికీ సమిష్టికృషితో సాధించవచ్చునన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అంకితభావంతో పనిచేయాలన్నారు. మణుగూరు ఏరియాలో పనిచేసింది స్వల్ప కాలమైనప్పటికీ ఎప్పటికీ ఇక్కడి అభిమానం, ఆదరణ మర్చిపోలేనన్నారు. మణుగూరు ఏరియా అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు తప్పక అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నర్సి రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, వెంకటరమణ, వెంకట్రావు, సలగల రమేష్, శ్రీనివాసరావు, వెంగళరావు, శ్రీనివాసమూర్తి, సీహెచ్.శ్రీనివాస్, అనురాధ, ప్రసాద్, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, బాబుల్‌రాజ్, సాయిల సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి, మన బస్తీ-మనబడి ప్రారంభం

ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక విద్యా, వైద్యం, వ్యవసాయ రంగంలో గుణాత్మకమైన మార్పులు వచ్చాయని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మన ఊరు-మన బడి,



మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ బస్తీలో పనులు పూర్తయిన పాఠశాలలను ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్ధేశం మేరకు పనులు పూర్తయిన బడునలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. జిల్లా కల్టెర్ అనుదీప్ దురిశెట్టిలు కలిసి ప్రారంభించారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగంలో ప్రత్యేక దృష్టి సారించి అనతి కాలంలోనే వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు చేసుకుంటూ రైతులకు అండగా నిలుస్తూ దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్యేత తెలిపారు. వైద్య



రంగంలో కూడా జాగ్రత్తతో చేయూతనిస్తూ గర్భిణీల దగ్గరి నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. విద్యా రంగం చూసుకుంటే నేడు



కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకమైన గుణాత్మకమైన మార్పులతో విద్య అందిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి దగ్గర నుంచి బాలబాలికలకు వేరువేరు మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్‌లతో పాటు ఆహ్లాదకరమైన పచ్చదనంతో పాఠశాలలు కళకళలాడుతున్నాయని



కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 21వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత, ఇతర కౌన్సిలర్లు, కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, ఆర్‌అండ్‌బి డీఈ, ఏఈ, ఎస్ఎంసీ ఛైర్మన్లు ఇర్ఫాత్ భేగం, చిత్తారి సునీత, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొమరారాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని దీక్షలు

ఇల్లెందు, ప్రభాతవార్త :

కొమరారం కేంద్రంగా నూతన మండలం, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమాన్ని ఇల్లెందు రెవిన్యూ డివిజన్, నూతన మండలాల సాధన జేఏసీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, కన్వీనర్ అబ్దుల్ నబి, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఇల్లెందు మండల కార్యదర్శి నాయిని రాజులు రిలే దీక్షలలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం గుమ్మడి



నర్సయ్య మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉంటే వెంటనే నూతన జిల్లాలను, మండలాలను చేస్తున్నారని, కొమరారం మండలం చేయడం న్యాయమైన డిమాండ్ అయినప్పటికీ ఎన్నో పర్యాయాలు మంత్రులు, ఎమ్మెల్యేలకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోని పరిస్థితి అని అన్నారు. ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాలలో కొమరారం కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలని ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని గుమ్మడి డిమాండ్ చేశారు. మొదటి రోజు దీక్షలో కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చా, సర్పంచి నాలి కృష్ణవేణి, ప్రజాపంథా డివిజన్ నాయకులు పూనెం కుమార్, వార్డు సభ్యులు వాంకుడోత్ శంకర్, ఎలుగు శాంతారావు, భూక్య పాపా, పీవైఎల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ కోటేశ్ పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా వ్యాపారస్తులు పొద్దుటూరు రాజేశ్వరరావు, అనుగోజు పెద్దచారి, ప్రజాపంథా ప్రాంతీయ కమిటీ నాయకులు కొమరారం ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగులో 2419 మందికి పరీక్షలు



కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:

కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని డాక్టర్ నెల్లూరి చందన, ఆరోగ్య విస్తరణాధికారి బానోత్ దూప్‌సింగ్, వైద్య సిబ్బంది బుధవారం తెలిపారు. ముచ్చర్ల, బర్లగూడెంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల్లో ఇప్పటివరకు 2,419మందికి కంటి పరీక్షలకు నిర్వహించారు. 438మందికి కంటి అద్దాలను అందజేశారు. మరో 309మందికి కంటి అద్దాలు అందించేందుకు ఆర్డర్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, అంధత్వం నుండి రక్షణ పొందాలని నేత్ర వైద్య సహాయక నిపుణులు రాజశేఖర్, సంపూర్ణ కోరారు. .

## విద్యుద్ఘాతంతో బాలుడు మృతి

కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతంతో బాలుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం జగన్నాథ తండ పంచాయితీ పరిధిలోని రేపల్లెవాడలో బుధవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.....గుగులోత్ రాకేష్ (14) మిర్చి కళ్ళం వద్దకు వెలుతున్న క్రమంలో కళ్ళంలో ఉన్న ఇనుప కరెంట స్తంభంకు ప్రమాదవశాత్తు తాకటంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బాలుని చికిత్స నిమిత్తం కుటుంబాకులు, స్ధానికులు ఖమ్మం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. కుమారుని మృతితో తల్లిదండ్రులు, కుటుంబీకులు, బంధువులు బోరున విలపించారు. బాలుని మృతితో గిరిజనతండాలో విషాదం అలుముకుంది. మృతి చెందిన బాలుడు రాకేష్ స్ధానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ, తరగతి చదువుతున్నాడు.

## ఏజెన్సీలో వందశాతం పదోన్నతులు గిరిజనులకే ఇవ్వాలి

బయ్యారం పిబ్రవరి 1ప్రభాతవార్త:

ఏజెన్సీప్రాంతంలో వంద శాతం నియామకాలు స్థానిక గిరిజనులకు కల్పించాలని కోరుతూ బుదవారం మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్‌కు ట్రైబల్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటి ( టిటిజెఎసి) వినతి పత్రం అందజేశారు. ఇది రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ నందు పొందు పర్చబడినదని ఇది గిరిజనుల హక్కుఅని, మైదాన ప్రాంత గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఐటిడిఎ పరిదిలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు బదిలీలు ,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని కోరారు.




## ఇల్లెందు ఏరియాలో 176 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు, ప్రభాతవార్త :




సింగరేణి ఇల్లెందు ఏరియాలో జనవరి-2023 నెలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి కంటే ఎక్కువ తీసి 176 శాతంలో నిలిచిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి నెలలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 2.77 లక్షల టన్నులకు గాను 4.88 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 176 శాతం ఉత్పత్తి చేశామని తెలపారు. 3.48 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.88 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 1.29 లక్షల టన్నులు మొత్తం 5.65 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. జనవరి నెలలో 96 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని జీఎం తెలపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం సీఎంపీఎఫ్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :

కొత్తగూడెంలోని సీఎంపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ప్రస్తుత ఉద్యోగులు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ యొక్క ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే డిజిటల్ కమ్యూనికేషన్ ద్వారా త్వరితగతిన పరిష్కరించడం కొరకు ఈ డిజిటల్ కమ్యూనికేషన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని, ప్రావిడెంట్ ఫండ్ మరియు ఫెన్షన్ సమస్యలు ఏమైనా ఉంన్నట్లైతే ఈ మెయిల్ ఐడీ, ఫోన్ వాట్సప్ నెంబర్ ద్వారా తమ సమస్యలను సీఎంపీఎఫ్ అధికారులకు తెలపాలని జీఎం అన్నారు. వాట్సప్ నెంబర్ 9490345763కి, ఈ మెయిల్ ఐడికి పంపాలని తెలిపారు.

## మన బడి పనులను వేగవంతం చేయాలి



కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:

మన ఊరు - మన బడి పనులను వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలను తీసుకోవాలని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్, ఐటీడీఏ ఏఈ ఎస్ ఆర్ ఆర్ మూర్తి, ఏపీవో అద్దంకి శ్రీరాణి కోరారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో మండల స్ధాయిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు ప్రసంగించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించి కూలీల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంపొందించి ప్రభుత్వ ఆశయంను, కూలీలు, పేదల ఆకాంక్షలను నేరవేర్చాలని అన్నారు. ఉపాధి పథకం పేదల పాలిట వరమన్నారు. పథకంను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు హట్కర్ పార్వతి, భార్గవి, అనురాధ, విజయ, రమేష్, రాజేష్, సురేష్, రవికుమార్, నెహ్రూ, అనిల్‌కుమార్, మోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు సుప్రియ, బావుసింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు కమలకుమారి, పర్శ్య, దాసరి వెంకటనర్సయ్య, మాన్సింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు అల్పాహారం-ప్రారంభించిన మెచ్చా





*దమ్మపేట, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):* స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా అల్పాహారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తూ అల్పాహారం అందజేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని మెచ్చా ప్రారంభించి విద్యార్థులకు అందజేశారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ నేడు ప్రభుత్వం కార్పొరేట్‌కు ధీటుగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ విద్యను అందజేస్తుందని అన్నారు. రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మెచ్చా కోరారు. ఇదిలా ఉండగా దమ్మపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సికె నాగార్జున విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం క్లబ్ తరపున రూ.5వేల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కేసరి లక్ష్మి, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, హెచ్ఎం మస్తాన్, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి



*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* రజకులంతా ఐక్యంగా ఉండాలని, ప్రభుత్వంతో పోరాడి మన హక్కులను సాధించుకోవాలని రజక సంఘ జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పిలుపు నిచ్చారు. బుధవారం అశ్వారావుపేటలో నిర్వహించిన సంఘ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటున్న రజకులను, నాయిబ్రాహ్మణులను విద్యుత్‌శాఖ వారు బిల్లులు కట్టాలని వేధిస్తున్నారని లబ్దిదారులు వాపోతున్నారని అన్నారు. తక్షణం ప్రభుత్వం ఉచిత బిల్లుల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు లాగ రజకబంధు అమలు చేయాలని కోరారు. అనంతరం మండల నాయకులు బుచ్చిబాబు, ఆదినారాయణల ఆధ్వర్యంలో రజకులకు ఇచ్చిన ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలపై అధికారుల వేధింపులు ఆపాలని కోరుతూ విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముసలయ్య, శ్రీను, కృష్ణ, నారాయణ, అప్పన్న, నాగేశ్వరావు, వరలక్ష్మి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేట తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విల్సన్

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*



అశ్వారావుపేట మండల నూతన తహశీల్దార్‌గా విల్సన్ బుధవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా అశ్వారావుపేటలో పనిచేస్తున్న చల్లా ప్రసాద్‌ను వేరే మండలానికి బదిలీ చేయగా జూలూరుపాడులో పని చేస్తున్న విల్సన్‌ను అశ్వారావుపేటకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈక్రమంలో బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మెచ్చాకు వినతి



*దమ్మపేట, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):* దమ్మపేట ప్రభుత్వ వైద్యశాలలో గల సమస్యలపై అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో మెచ్చాను కలుసుకున్న సిపిఐ నాయకులు మాట్లాడుతూ దమ్మపేట ప్రభుత్వ వైద్యశాలలో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి 30 పడకలు మంజూరి చేయించాలని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు దమ్మపేట ఆసుపత్రిలోనే చేయాలని, 24గంటలు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, వైద్యులను నియమించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వసతుల కల్పనకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, బత్తుల సాయి, బెజవాడ రాము, గాజుబోయిన కృష్ణవేణి, జానీబేగం, శాంతి, నాగమణి, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*దమ్మపేట, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*



దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ప్రవేశ పరీక్ష రాయడానికి గాను ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అర్హులని అన్నారు. సీటు సంపాదించిన వారికి ఇంటర్ విద్యతో పాటు నీట్, ఐఐటి కోచింగ్ అందించడంతో పాటు కళాశాలలో అన్నిరకాల అధునాతన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ ఫిబ్రవరి 17గా తెలిపారు. వివరాలకు 9121174434 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## విద్యుత్ వినియోగదారులపై ఎసిడి భారం తగ్గించాలి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):* ప్రభుత్వం వెంటనే విద్యుత్ వినియోగదారులపై ఎసిడి భారాన్ని తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు మోయలేని భారాలు మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా అందడం లేదని, 24గంటలు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, గద్దం సత్యనారాయణ, గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరావు, అప్పారావు, జగన్నాధం, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ కోటిరత్నం

*కామేపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):* కొత్త లింగాల ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎన్‌సీడీ పీవో డాక్టర్ కోటిరత్నం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు బి.సక్కుబాయి, బి.సునీత, ఆశా కార్యకర్తలు బి.జయమ్మ, ఈ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త లింగాల వెల్‌నెస్ సెంటర్ డాక్టర్‌గా వైష్ణవి బాధ్యతలు చేపట్టారు.




## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 01 , (ప్రభాతవార్త):* మండలంలోని పత్రికా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానికశాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావును ఆయన స్వగృహంలో కలిసి అన్నపురెడ్డిపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుకల్లోజి అచ్చయ్య అధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగానూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుని, మిగిలిన సభ్యులను ఆయన అభినందించి జర్నలిస్టులసమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, జర్నలిస్టులకోసం తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, మండలంలో మొదటి నుండి జర్నలిస్టుల పనితీరు ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు సీతయ్య, ప్రధాన కార్యదర్శి చందు, గౌరవ సలహాదారు నాగేశ్వరావు, చెన్నారావు, మాధవరావు, ఉమా మహేశ్వరరావు, బాలయోగి, కిషోర్ పాల్గొన్నారు.

## జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానం



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 01 , (ప్రభాతవార్త):* మండల కేంద్రంలో గల శ్రీ గోపయ్య, తిరుపతమ్మ, అంకమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల దేవాలయం నందుఫిబ్రవరి 5 వ తేదీన ప్రతిష్ఠించనున్న జీవధ్వజ ప్రతిష్ఠామహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ పునఃనిర్మాణ కర్తమారగాని శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మంగళతోరణాలతోప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలలో యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, శనివారం ధ్వజస్తంభంఊరేగింపు, ఆదివారం ప్రతిష్ఠ అనంతరం స్వామివారి కళ్యాణం, మహాఅన్నదాన కార్యక్రమంతో ముగుస్తాయన్నారు. సుమారు 10 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఎటువంటిఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలియజేశారు. మారగాని వెంట దోసపాటి రాంబాబు, పానుగంటి రాఘవులు, ఇనపనూరి రాంబాబు, లక్ష్మణరావు, కోటేశ్వరరావు ఉన్నారు,

## ప్రభుత్వ హామీలు అమలు చేయాలి:సిపిఐ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):*



ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జరిగిన సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ సయ్యద్ సలీమ్, మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణలు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు, ఎస్సీ, ఎస్టీలకు 3ఎకరాల భూమి, గిరిజనులకు పాస్‌పుస్తకాలు, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, సత్యనారాయణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**-సాంప్రదాయాలను గౌరవించాలి**

*కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. సింగరేణి మండలం ఎర్రబోడు పంచాయతీలోగల కోయగుంపులోని సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల జాతరను బుధవారం ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గిరిజన సాంప్రదాయాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంఎల ఏకు స్వాగతం పలకగా వారితో పాటు కొంత సేపు నృత్యం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డలైన సమ్మక్క సారలమ్మ పోరాట స్పూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. సమస్యలు వచ్చినపుడు పరిష్కరించే క్రమంలో



ముందుకు సాగాలని పోరాడితేనే విజయం వస్తుందని వారి జీవితగాధలు మనకు తెలియజేస్తుందన్నారు. పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, మండల అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,



డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, డేగల ఉపేందర్, మండల సర్పంచ్‌ల సంఘ అద్యక్షులు భూకా య రంగారావు, సర్పంచ్‌లు సక్రాం, మాలోతు కిషోర్, కురసం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు ఈసాల నాగేశ్వరరావు, భూకా య రాంకిషోర్‌నాయక్, పార్టీ మండల కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఏ.చే షీ షర్టుల పంపిణీ

*కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

సిపిఎం పారీ ట సీనియర నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు మాణిక్యారంకు చెందిన కొత్తూరి కృష్ణమూరి జ్ఞాపకార్దం కొత్తూరు శ్రీనివాసరావు, రాద దంపతులు పదివేల రూపాయల విలువ గల టీ షర్టులను బుధవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా యువకులకు అందజేసారు. ఆ టీషర్టులను జాతర నిర్వహణ కమిటి సభ్యులు పలువురు యువకులకు అందజేసారు. అనంతరం శ్రీనివాసరావు రాధ దంపతులను ఎంఎల్ఏను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, మండల అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, డేగల ఉపేందర్, మండల సర్పంచ్‌ల సంఘ అద్యక్షులు భూకా య



రంగారావు, సర్పంచ్‌లు సక్రాం, మాలోతు కిషోర్, కురసం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు ఈసాల నాగేశ్వరరావు, భూకా య రాంకిషోర్‌నాయక్, పార్టీ మండల కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

# అబుదాబిలో వైరా బాలుడు చంద్రహాస్ దుర్మరణం



**అబుదాబిలో మరణం-వైరాలో అంత్యక్రియలు**

*వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:*

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబి నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైరా పట్టణానికి చెందిన సింగు రాజేష్, ఇందిరా దంపతుల కుమారుడు సింగు చంద్రహాస్(7) దుర్మరణం పాలయ్యారు. వైరా మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని సుందరయ్యనగర్ నివాసి సింగు నాగేశ్వరరావు కుమారుడు సింగు రాజేష్ సివిల్ ఎలక్ట్రికల్ ఇంజినీరుగా అబుదాబిలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. సింగు రాజేష్ అతని భార్య ఇందిరా, కుమారుడు సింగు చంద్రహాస్‌తో కలిసి అబుదాబి నగరంలో నివాసం ఉంటున్నారు. ఆదివారం సింగు చంద్రహాస్ వారి ఇంటి ముందు సైకిల్‌తో ఆడుకుంటూ రోడ్డు పైకి వెళ్లడంతో కారు ఢీకొని దుర్మరణం చెందారు. బుధవారం సింగు చంద్రహాస్ భౌతికఖాయాన్ని తల్లిదండ్రులు వారి స్వగ్రామం వైరాకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఉన్న ఏకైక కుమారుడు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సింగు చంద్రహాస్ భౌతికఖాయాన్ని సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు గుడిమెట్ల మోహన్‌రావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్, పలువురు ప్రముఖులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మన ఊరు మన బడి పాఠశాల ప్రారంభం

*వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద ఎంపికైన వైరా మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల గొల్లెనపాడులో సుమారు రూ.20లక్షలతో చేపట్టిన అభివృద్ధి మన ఊరు మన బడికి ఎంపికైన మండల పరిషత్ ప్రాధమిక ఉన్నత పాఠశాలను లావుడ్యా రాములునాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెసి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదురనగ, గ్రామ సర్పంచ్ కంచర్ల మరియమ్మ, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రతననం, ఎంపిటిసి కిలారి లక్ష్మీ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ లాల్‌మహ్మద్, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ పాపగంటి బాబురావు, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, డిఈ వైకుంఠచారి, తహశీల్దార్ అరుణ, ఎంపిడివో రమాదేవి, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ,



ఎంఈవో కె.వెంకటేశ్వర్లు, ఎంపివో జ్యోత్స్నదేవి, ఏఈ సురేష్, నోడల్ ఆఫీసర్ వీరభద్రరావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి.శివనారాయణ, గ్రామ సెక్రటరీ శ్రీనివాసరావు,పాఠశాల సిబ్బంది, విద్యార్ధిని, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య

*వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైరాకు చెందిన బొడ్డు కృష్ణయ్య ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ సమక్షంలో ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోపాలమిత్ర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకోవడంలో ముందుంటానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సంఘం అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్(నల్గొండ), కార్యదర్శిగా బందయ్య (వికారా బాద్)తో పాటు ఖమ్మం జిల్లాలో వైరాకు చెందిన బొడ్డు కృష్ణయ్యకు స్థానం కల్పించారు.






## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎం.ఎల్.ఏ.



*కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

సింగరేణి మండలం వెంకటియాతండాకు చెందిన బిఆర్ఎస్‌పారీ సీనియర్ నాయకులు గుగులోతు కరణ్‌సింగ్‌ను బుధవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న కరణ్‌సింగ్ కుటుంబసభ్యులను ఓదార్చి బరోసా కలి ్పంచారు. బొక్కలతండాలో వాంకుడోతుమన్యా ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. కారేపల్లిలో గణిత నారాయణ రోడ్డు ప్రమాదంలో కాలు విరగటంతో ఆయన్ను పరామర్శించారు. గిద్దవారిగూడెంలో కల్తీ భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడి ్పటిసి వాంకుడోతు జగన్, జడ్పీటిసి ఉన్నం వీరేందర్, జవ్వాజి శ్రీనివాసరావు, కారేపల్లి జమామసీదు కమిటి అధ్యక్షులు గౌసుద్దీన్, జడల వెంకటేశ్వర్లు, బద్దూలాల్, చందు, తాతా వెంకటేశ్వర్లు, డంకెన రవీందర్, సోమందుల నాగరాజు పాల్గొన్నారు.

## పార్టీపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఊరుకునేదిలేదు

*కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వానికి వ ్యతిరేకంగా సోషల్ మీడియాలో సంబందిత పార్టీ బాద్యులు ఎవరైనా పోస్టులుపెడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని సిం మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ తెలిపారు. మండల పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం బిఆర్ఎస్ అధ్యక్షులు ,ఎంఎల్సి తాతా మధుసూధన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టింగ్‌లు పెడితే సహించేది లేదన్నార. సోషల్ మీడియా వేదికగా గ్రూప్‌లో మంగళవారం జిలా ్ల అధ్యక్షులుపై అనుచిత పోస్టింగ్‌లు పెట్టడం వారు కూడా పార్టీలో ఉండి వ్యతిరేక పోస్టులు పెడితే సహించేది లేదని పార్టీ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తల్లిలాంటి పార్టీ, ప్రభుత్వంపై వ్యతిరేకంగా తమ ఇష్టం వచ్చినట్లు పోష్టింగ్‌లు పెట్టడం పద్దతి కాదన్నారు ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, తోటకూరి పిచ్చయ్య, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, ముత్యాల సత్యనారాయణ, అడపాపుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, మాలోతు కిషోర్, బానోతు కుమార్, సక్రాం, మండల బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్, యర్రబెల్లి రఘు, వాంకుడోతు నరేష్, మజీదుపాషా, ఆదెర్ల రామారావు, ఆపీసు ఇంచార్జి శ్రీను పాల్గొన్నారు.

## 3వ వార్డులో అల్పాహారం

*వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:*



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 9వ రోజు 3వ వార్డులో సంతబజార్ నందు నిత్య ఉచిత అల్పాహారం పేదలకు అందించారు. కొత్తూరి మనోజ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కొత్తూరు రమణ, సులోచన దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతూరు నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, గద్దె నీరజ, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేస్, రాయల కృష్ణారావు, నాళ్ళ నాగేశ్వరరావు, ఏదునూరి శ్రీను, ఏదునూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ వెంకటేష్ ..... ఏసీపీని సన్మానించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** కల్లూరు ఏసీపీగా ఎన్ వెంకటేష్ దాదాపు నాలుగేళ్లపాటు విధులు నిర్వహించి శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రత్యేక కృషి చేశారని సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచకు బదిలీ వెళ్తున్న ఏసీపీ వెంకటేష్‌ను క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సండ్ర సన్మానించారు. పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నాలుగేళ్లపాటు విధులు నిర్వహించి అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, తోటి సిబ్బందితో తత్సంబంధాలు కొనసాగిస్తూ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని, ఇదే స్ఫూర్తితో పాల్వంచ డివిజన్‌లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.కరుణాకర్, ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ తదితరులుపాల్గొన్నారు.

**రిలీవ్ అయిన సీసీపీ .**

ఏసీపీ ఎన్. వెంకటేష్ బుధవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఇక్కడి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ డీఎస్పీగా విధులలో చేరారు. కల్లూరు ఇంచార్జి ఏసీపీగా వైరా ఏసీపీ రెహమాన్ బాధ్యతలు స్వీకరించారు.

# సత్తుపల్లిలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటన



**సత్తుపల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈపర్యటనలో కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముందుగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో రూ. 4 కోట్లతో నిర్మాణాలు చేపట్టినటువంటి వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ మార్కెట్‌ను వచ్చే మార్చి నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ సుజాతను కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. అనంతరం తామర చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతున్న వివిధ పనులను ఆయన పరిశీలించారు. అలాగే జ్యోతి నిలయం సమీపంలో ఎన్టీఆర్ కెనాల్‌ను స్టేడియం నిర్మాణం కోసమని స్థల పరిశీలన చేశారు. అదే విధంగా ఏరియా ఆస్పిటల్ సమీపంలోని ఫారెస్టు స్థలాన్ని పరిశీలించి అక్కడ క్యాన్సర్ హాస్పిటల్‌కు అనువుగా ఉంటుందేమోనని వారు పరిశీలించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో సీఐ టి.కరుణాకర్, ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ తదితరులుపాల్గొన్నారు.

# పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

## మన ఊరు - మన బడి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పెట్టుకొని రూ. 10వేల కోట్లు ఈ పాఠశాలలకు ప్రభుత్వం వెచ్చించనుందని అన్నారు. సత్తుపల్లి మండలంలో ఈ పథకం కింద బుగ్గపాడులో రూ. 26 లక్షలతో, పెద్ద పాకలగూడెం గ్రామంలో రూ. 28 లక్షలతో ఈ పథకం కింద నిర్మించిన నూతన భవనాలను బుధవారం ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 120 పాఠశాలలను ఎంపిక చేసి ఈ పథకం కింద పాఠశాలలను రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలని పెట్టుకున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. మండలంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పలు గ్రామాలలో ఆయన సందర్శించి ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మాధురి పంక్షన్ హాలులో నియోజకవర్గంలోని



58 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం కింద రూ. 58 లక్షల పై చిలుకు చెక్కులను ఎమ్మెల్యే సండ్ర లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఈ ప్రభుత్వాన్ని కొంత మంది స్వార్థపరులు వారి స్వార్థం కోసం ఈ అభివృద్ధి పథకాలగురించి విమర్శలు చేస్తున్నారని, కొంత మంది అమాయక గిరిజనులను రెచ్చగొడుతూ వారికి పట్టాలు ఇప్పిస్తామని గిరిజనుల వద్ద డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు విధానాలను పాల్పడే వారి పట్ల మోసపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.కరుణాకర్, ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ,



ఆర్అండ్‌బీ ఇఇ హేమలత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎండిఓ సుబాషిణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఎంఈఓ రాములు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, సొసైటీ చైర్మన్‌లు తుమ్మూరు శ్రీరాంప్రసాద్, మందపాటి వెంకటరెడ్డి, పాకలగూడెం, బుగ్గపాడు సర్పంచ్‌లు దుగ్గిరాల వాణి రవి, కారం జయేంద్రరావు, ఆర్అండ్ బి జేఇ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన అధికారులు

**కల్లూరు, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త)** కల్లూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత ఆసుపత్రిని బుధవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సీతారాములు కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రతి రోజు 150కు తగ్గకుండా పరీక్షలు చేయాలని, అవసరమైన వారికి ప్రత్యేక వైద్యం చేసి కంటి అద్దాలు ఇవ్వాలని, రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రమీల చిన్న పిల్లలకు తేదీలు వారీగా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని, తల్లి, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు, సూచనలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, రికార్డులలో నమోదులు తప్పనిసరిగా చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కోరారు. ఈ



కార్యక్రమంలో వైద్యులు నవ్యకాంత్, సీహెచ్ఓ రేవతి, డివిజనల్ జనన మరణాల నమోదు అధికారి ఛార్లెస్, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.




# మిర్చి తోటలను పరిశీలించిన మండల కిసాన్ సెల్ అధ్యక్షులు



**కల్లూరు, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు కల్లూరు మండలంలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామాలలో కల్లూరు మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మరెడ్డి మిర్చి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలించిన పిదప మిర్చి పంటకు వచ్చిన నల్లపోడు, తెగుళ్ళ వలన రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని, ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వనుకూరి నరసింహారెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు గోను వెంకటకృష్ణ, పేరువంచ గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతులు పాశం నాగేశ్వరరావు, దశరథ రామయ్య , మారోని శ్రీను, చిలకా మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ

**కల్లూరు, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త)**



కల్లూరు మండల భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నిక పట్టణంలోని ఎల్లంకి ఎస్టేట్ మండల తాపీ వర్కర్స్ యూనియన్ ప్రాంగణంలో బుధవారం జరిగింది. అధ్యక్షులుగా కప్పలబంధం రోడ్డు నివాసముంటున్న సీనియర్ తాపీ వర్కర్ ఉప్పు నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అల్లు ఆశీర్వాదం, కార్యదర్శిగా ఎస్‌కె. మహబూబ్ అలీ, కోశాధికారిగా వేల్పుల రవికుమార్, గౌరవ అధ్యక్షులుగా మూర్తాల పిచ్చిరెడ్డి, పున్నం కృష్ణ, లాల్ మహమ్మద్, జానీ, నజీర్, కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి బాలస్వామి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పు నరసింహారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నుండి మండల భవన నిర్మాణ వర్కర్లకు యూనియన్ భవనం లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, అందులో భాగంగా ప్రస్తుతం నిర్మించుకుంటున్న భవనానికి, ప్రజాప్రతినిధులు చేయూతనివ్వాలని కోరారు. ఇన్సూరెన్స్ లేని కార్మికులు వెంటనే ఇన్సూరెన్స్‌లో జాయిన్ అయి ప్రభుత్వ ఫలాలు అందుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ఎంపిపి రఘు జన్మదిన వేడుకలు



**కల్లూరు, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త)** మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బీరవల్లి రఘు జన్మదిన వేడుకలు బుధవారం పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, జట్పీటీసీ, ఎంపిటిసిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్కినేని రఘు బీరవల్లి రఘును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ బి. రవికుమార్, పంచాయితీ అధికారి వీరస్వామి, పంచాయితీ సెక్రటరీలు, మండల పలు శాఖల అధికారులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ రఘుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేలకొండపల్లి జర్నలిస్ట్లకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయిస్తా

### కేసిఆర్‌ను ఆశీర్వదించండి: కందాళ

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*</u>

ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికి విద్య, ఆరోగ్యం ఎంతో అవసరమని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లిలోని సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు దాదాపు రూ.4.99 లక్షలు వ్యయంతో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. మన ఊరు -మన బడి పేరిట రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలంలో 22 ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి పేరిట ప్రభుత్వం వేలాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ఆయన చెపా ్పరు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నేలకొండపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం రూ.10కోట్లు నిధులు మంజూర్ చేసారని ఆయన చెప్పారు. గ్రామంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పూర్తి



చేయాలని, భక్తరామదాసు ధ్యాన మందిరంను మరింతగా అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. సింగారెడ్డిపాలెం పాఠశాల స్థలం ఎక్స్ టెన్షన్ కోసం రూ.2కోట్లు కేటాయించాలని ఆయన చెప్పారు.

గ్రామాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని ఆయన అన్నారు. ప్రయివేట్ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు నేలకొండపల్లి జర్నలిస్ట్లకు ఇళ్ళ స్థలాలు మంజూర్ చేయిస్తానని ఆయన స్థానిక జర్నలిస్ట్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఆర్‌అండ్‌బి ఈఈ శ్యామ్‌సుందర్, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు



సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మీ, సింగారెడ్డిపాలెం పాఠశాల హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్‌ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, సమ్మద్, పగిడికత్తుల రాంబాబు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయండి

### -నా వంతు సహాయం అందచేస్తా: కందాళ

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*</u>

నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇందుకు తన వంతు ఆర్ధిక సహయం అందచేస్తానని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి మండల కేంద్రం నందు స్థానిక ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో చేపట్టిన నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. భవన నిర్మాణ పనుల విషయమై స్థానిక ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రతినిధులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సొంత భవనం నిర్మాణం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఆయన



చెప్పారు. మిగిలిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. జర్నలిస్ట్లకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు డేగల వెంకటేశ్వరరావు, కార్యదర్శి తోళ్ళ బుచ్చాలు, గౌరవాధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు, ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్ట్ ప్రతినిధులు కాసరబోయిన వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎన్‌డి కర్ణ, కోలేటి నారాయణ, కందికొండ శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఆర్‌అండ్‌బి ఈఈ శ్యామ్‌సుందర్, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.




# జాతరలో సారలమ్మకు పూజలు



<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>

మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో శ్రీసమ్మక్క సారలమ్మల మినీ జాతరలో రెండవ రోజు సారలమ్మను గద్దె వద్దకు తీసుకువచ్చారు. గిరిజనుల ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మల మినీ జాతర మారాయిగూడెం గ్రామంలో వ ం ం గ ళ ఎా ం ం



ప్రారంభమైంది. రెండవ రోజు బుధవారం సారలమ్మను గుట్ట వద్ద నుండి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, నడుమ సారలమ్మను గద్దెల వద్దకు తోడ్కొని వచ్చారు. గద్దెపై ఉన్న సారలమ్మను దర్శించుకునేందుకు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన అనేక భక్తులు సారలమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. గురువారం సమ్మక్క దేవత గద్దెల వద్దకు వచ్చే కార్యక్రమం ఉంటుందని జాతర కమిటీ తెలిపింది. ఫిబ్రవరి 03వ తారీఖు వరకు మారాయిగూడెం గ్రామంలో మినీ జాతరను నిర్వహిస్తున్నట్లు, ఈ జాతరకు వేలాదిమందిగా భక్తులు తరలి వచ్చి శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకోవాలని జాతర కమిటీ విజ్ఞప్తి చేసింది. దేవర బాలలుగా సోడి శాంతమ్మ, అచ్చెమ్మలు వ్యవహరిస్తున్నారని, మారాయిగూడెం గ్రామం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని జాతర కమిటీ తెలిపింది.

## ఆశ్రమ పాఠశాలల్లో వాయిస్ ఫర్ గర్ల్స్‌పై శిక్షణ

<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>


మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాయిస్ ఫర్ గర్ల్స్ శిక్షణ శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని మూడు ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు వాయిస్ ఫర్ గర్ల్స్‌పై జనవరి 27 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 160 మంది బాలికలు వాయిస్ ఫర్ గర్ల్స్ శిక్షణ పొందుతున్నారు. అమ్మాయిలకు ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, విద్య, వృత్తి, భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఎఫ్‌సీలు సుప్రజ, వేణీశ్రీ, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో గిరిజనులకు అన్యాయం

**-నష్టపరిహారం చెల్లించకుండా పనులు సాగించడం హేయం -మావోయిస్టు ఆజాద్ పేరిట లేఖ విడుదల**

<u>*చర్ల, ప్రభాతవార్త :*</u>

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న భారీ ప్రాజెక్టు పనుల్లో సీతారామ ప్రాజెక్టు పనులు కూడా ఉన్నాయని, ముఖ్యంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం కొడిసెగట్టు, ఆర్లపెంట గ్రామాలకు చెందిన గిరిజనులు ఈ కాలువ నిర్మాణంలో తమ భూములను కోల్పోయి నిర్వాసితులుగా మారారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. ఈ ప్రాంతంలో ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం ఏరియల్ సర్వే చేశారని, నష్టపరిహారం కూడా ప్రభుత్వం ప్రకటించిందని, కాలువ నిర్మాణం కోసం ఏరియల్ సర్వే గిరిజనులకు వివిధ రకాలుగా నష్టపరిహారం చెల్లించారని, దీనిని కూడా దళారీలు, అధికార పార్టీ నాయకుల ఎప్పుచేతల్లో వారి కన్నుసన్నల్లో జరిగిందని ఆరోపించారు. ఈ రెండు గ్రామాల్లో భూములు కోల్పోయిన నిర్వాసితుల లెక్క తేలిందని, ఎవరి భూములు కోల్పోతున్నారో వారి వివరాలతో గెజెట్ విడుదల చేసిందని, ఇదే అదునుగా భావించిన కొందరు మధ్యదళారీలు, రాజకీయ పార్టీల నాయకులు గిరిజనుల నోటి కాడి డబ్బును వారికి చేరకుండా అధికారులను వాడుకొని పేదల సొమ్మును కాజేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా అధికార పార్టీలో ఉన్న కొందరు స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి అధికారులను అడ్డం పెట్టుకుని నిర్వాసిత గిరిజనులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిర్వాసితులు దళారులు చెప్పిన కమీషన్‌ల ఇచ్చేందుకు సరే అంటే తప్ప పనిజరగని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో అధికారులు గిరిజనేతర పెత్తందార్ల దగ్గన ఉన్న ప్రభుత్వ భూములు గిరిజనుల పేరుపై చూపించి ఇటు అధికార పార్టీ నాయకులు, అధికారులు ప్రభుత్వ సొమ్మును పెద్ద మొత్తంలో కాజేసి తమ జేబులు నింపుకున్నారని, గిరిజనేతరుల పేరుపై ప్రభుత్వ భూమికి పెద్దగా నష్టపరిహారం ఇవ్వని కారణంగా ఆ భూమిని గిరిజనుల పేరుపై రికార్డులు తయారు చేసి పెద్ద మొత్తంలో కమీషన్‌లు దండుకుంటున్నారని ఆరోపించారు. కొన్ని భూములు కోర్టుల పరిధిలో బాధితులకు అనుకూలంగా తీర్పులు వచ్చినా అధికార పార్టీ నాయకులు అంగబలం, అర్ధబలంతో అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకుని బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, ఎలాంటి పరిహారం అందకుండా భూములు ఖాళీ చేయాలని అదికారులు నిర్వాసితులను ఒత్తిడి చేయడం హేయమైన చర్య అని, పరిహారం ఇచ్చే వరకు గిరిజనుల భూముల్లో కాలువ పనులు మొదలు పెడితే సహించేది లేదని, అధికార పార్టీ నాయకులు, దళారీలు సైతం ప్రజలను మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు,


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్)
భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్
కమిటీ (బీకే ఏఎస్ఆర్) తేది 01.02.2023
...రామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో గిరిజనులకు అన్యాయ...
నష్టపరిహారం చెల్లించకుండా పనులు సాగించడం హేయం

రాజకీయ పార్టీల నేతలు రాజ్యాంగాన్ని, గిరిజన చట్టాలను గౌరవించడం నేర్చుకోవాలని, డబ్బు కోసం ప్రాజెక్టు నిర్మాణ సంస్థల ఏజెంట్లుగా మారి ప్రజల ఉసురు పోసుకోవద్దని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భూములు కోల్పోయే నిర్వాసితులు నష్టపరిహారం అందేవరకు కాలువ పనులు అడ్డుకోవాలని, నిర్వాసితులు కలసికట్టుగా ఉంటూ సమస్య పరిష్కారం కోసం పోరాడాలని నిర్వాసితులకు పిలుపునిచ్చారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రతిష్టాత్మక పథకం మన బస్తీ - మన బడికి రూ. 7,289కోట్లు**

**రాష్ట్ర రవాణ శాఖ మంత్రి అజయ్‌కుమార్**



**ఖమ్మం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే ప్రతి సామాన్యుడికి నాణ్యమైన ఉన్నత విలువలు, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం రూ. 7,289లతో చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం మన ఊరు - మన బడి / మన బస్తి- మన బడి / మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా



అభివృద్ధి పనులను పూర్తి చేసిన పాఠశాలలను మంత్రి బుధవరం లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా నగరంలోని మామిళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలను రూ. 12.49లక్షలు, శాంతినగర్ ఉన్నత పాఠశాలలను రూ. 1.14కోట్లతో పూర్తి చేసి, పాఠశాలలను మంత్రి పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పేదలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించనున్నదని ఆయన తెలిపారు. కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళ అభివృద్ధి చేసి అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9,123సర్కార్ బడులలో రూ. 7.289కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన బోధన, నాణ్యమైన బోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని ప్రైవేట్ స్కూల్ బంద్ అయి పిల్లలు అందరూ సర్కార్ స్కూళ్ళకు వచ్చే విధంగా సకల వసతులు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో మొదటి విడతగా 426ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, 12 రకాల ప్రధాన అంశాలతో వసతులు కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తి స్థయిలో అన్ని పాఠశాలలో వసతులు కల్పించి ప్రతి సామాన్యుడికి విద్యను అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించామని, ఒకవైపు బోధన, మరో వైపు వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పిల్లఉ పుస్తక పఠనంతో పాటు నేర్చుకునేందుకు డిజిటల్ తరగతులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది ప్రారంభించనుందని అన్నారు. మన ఊరు - మన బడి వల్ల ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని ఇక నుండి మరీంత బలోపేతం అవుతాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్ళలో ఒక విద్యార్ది పైన తెలంగాణ ప్రభుత్వం రూ. 1.25లక్షలు ఖర్చు పెడుతుందని, విదేశీ విద్య కోసం వెళ్ళే విద్యార్ధులకు ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. స్కూళ్ళలో సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలపైన దృష్టి పెట్టాలని, వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడులలో ప్రవేశాల సంఖ్య మరీంత పెరిగే విధంగా సిబ్బంది నాణ్యమైన విద్యాబోధనను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... మన ఊరు, మన బడి / మన బస్తి, మన బడి క్రింద జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు, 60పాఠశాలలు పూర్తి స్థాయిలో పనులు చేసుకుని పున: ప్రారంభం చేసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాశాఖ రూ. 120కోట్లు మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెట్టుబడిగా పనులు చేపట్టిందని, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మంచి ప్రాంగణంలో ఉల్లాసంగా, ఇష్టంగా చదవాలని, ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీజర, జిల్లా డిసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక సురభి, జిల్లా విద్యాధికారి సోమశేఖర్,శర్మ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణాలాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**-రామాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను వేంలతాళాలం, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకువచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





**-భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు**

భీష్మ ఏకాదశి సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి విష్ణు సహస్ర పారాయణ చేశారు. ఈ తంతును అధిక సంఖ్యలో భక్తులు వీక్షించి తరించారు.

# భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అడ్డా

**-రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది**

**-జిల్లాలో గందరగోళ రాజకీయాలకు దూరంగా ఉండాలి**

**-మేకపోతు గాంభీర్యానికి ఎవ్వరూ భయపడరు**

**-అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు**

**-ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా మొత్తం బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అడ్డా అని, మొత్తం నియోజకవర్గాల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కైవసం చేసుకుంటామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రేగా కాంతారావు బుధవారం స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో అన్నారు. ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు భద్రాచలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం హరిత హోటల్‌లో పట్టణ అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అభ్యర్ధుల ఎన్నికపై కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధిష్టానం ఎవరి పేరు నిర్ణయించినా వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు, బిఆర్ఎస్ పార్టీకి పోటీని ఇచ్చే స్థాయిలో లేవని ఎద్దేవా చేశారు. జిల్లాలో జరుగుతున్నటువంటి గందరగోళ రాజకీయాలకు దూరంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజేపీ పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న కళ్యాణలక్ష్మి, దళిత బంధు, రైతు బంధు వంటి పథకాలు బిజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు అవుతున్నాయా అంటూ ప్రశ్నించారు. ధన బలంతో ఎమ్మెల్యేలను



కొనాలనే బిజేపీ పార్టీ ప్రయత్నం విఫలమై పార్టీ పరువు పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ముఖ్యంగా టూరిస్టుల్లా వచ్చే నాయకులను నమ్మవద్దని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక ప్రజా సమస్యలపై దృష్టి సారించే నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దళిత బంధు పథకం స్థానిక ఎమ్మెల్యేకు బంగారు బాతు గుడ్డుగా అయిందని ఆయన విమర్శించారు. దళిత బంధు పథకంపై మాట్లాడుతూ .. దళితబంధు పథకంపై స్థానిక ప్రజలు ఎటువంటి అపోహాలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. దళిత బంధు పథకం ఏడు సంవత్సరాల ప్రక్రియ అని, ఈ ఏడు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఒక్క దళిత కుటుంబానికి పథకం అందజేస్తామన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ .. కొందరు పార్టీని వీడే దమ్ము లేక పార్టీలోనే ఉంటూ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. మేకపోతు గంభీర్యానికి ఎవరూ భయపడరని అన్నారు. ధనబలంతో కొందరూ నిర్వహించే సమావేశాలకు ఒక్కొక్కరికి రూ.200ల నుండి రూ.2000ల వరకు ఇచ్చి జనాలను జన సమీకరణ చేస్తున్నారని ఆరోపించారు. కానీ బిఆర్ఎస్ పార్టీ సమావేశాలకు కార్యకర్తలు అభిమానంతో తరలి వస్తారని అన్నారు. ధన బలంతో విర్రవీగే వారిని చూసి ఇక్కడ ఎవ్వరూ భయపడమని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి గొప్ప నాయకత్వం ఉందని కార్యకర్తలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చర్లమార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, పార్టీ సీనియర్ నాయకులు మానె రామకృష్ణ, దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నెం సత్యాలు, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, పార్టీ ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతటి చిట్టిబాబు, పార్టీ అధికార ప్రతినిధి బల్లా రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్‌కుమార్, పార్టీ జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, పార్టీ యువజన అధ్యక్ష, కార్యదర్శులు గాడి విజయ్, ఆకుల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.